మాటే. కనుకనే మనకు ఆర్థిక నిర్మాణ సమస్యలు అసాధారణ ప్రాముఖ్యత వహిస్తున్నాయి. ఈ యుద్ధ క్షేత్రంలో మెల్లగా, క్రమక్రమంగా — శీఘ్రంగా అసలు వీలుపడదు — అయినప్పటికీ నిలకడగా సాగే అభివృద్ధివల్లనే ముందుకు వెళ్లడంవల్లనే మనం విజయం చేపట్టాల్సి వుంది...

“ప్రావ్ద” నెం. 119 సంచికలో
1921 జూన్ 2 న ప్రచురించబడింది.

వి.ఐ. లెనిన్, “రచనలు”,
4 వ రష్యన్ కూర్పు,
32 వ సంపుటి,
పుటలు 412–413

రిపబ్లిక్ వైదేశిక ఆంతరంగిక విధానం

తొమ్మిదవ అఖిల రష్యా సోవియట్ల మహాసభకు అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రజాకమిస్సార్ల కౌన్సిలూ ఇచ్చిన నివేదికనుండి

డిశంబరు 23, 1921

కామ్రేడ్స్! నేనిప్పుడు చెప్పినది మీకు సులభ గ్రాహ్యంగానే విస్పష్టంగానే వుంటుంది. మన విధానంపై మీ ఎదుట నివేదించే వారెవ్వరూ ఇతర విధంగా నివేదించుతారని మీరు అను కోరు కూడాను. ఇదే మన విధానమనీ, ఇది తప్ప మరొకటి కాదనీ మీరు తెలుసుకున్నారు. కాని దురదృష్టవశాత్తూ ప్రపంచంలో ఇప్పుడు రెండు ప్రపంచాలున్నాయి: గందరగోళపు స్థితిలో వున్నప్పటికీ ఎన్నడూ స్వచ్ఛందంగా లొంగనట్టి పాత ప్రపంచమూ, ఇంకా అతిబలహీనంగానే వున్నప్పటికీ అజేయమవడం కారణంగా పెరిగి వృద్ధికి రానున్న నూతన వర్ధమాన ప్రపంచమూ. ఈ పాత ప్రపంచానికి దాని పాత దౌత్యతంత్రం దానికి వుండనే వుంది, ముక్కు సూటిగానూ నిష్కపటంగానూ మాట్లాడేందుకు వీల్లేదనే నమ్ముతుంది ఈ పాత దౌత్యతంత్రం. ఈ పాత దౌత్యతంత్రం ఇలా అనుకుంటూంటుంది: దీనిలో ఏక్కడోగాని ఏదో ఒక మోసం అంటూ వుండక తప్పదు. (సభలో చప్పట్లూ, నవ్వులూ.) ఆర్థికంగానూ సైనికంగానూ సర్వశక్తివంతమైన ఈ పాత ప్రపంచం తన ప్రతినిధిని మన దగ్గరకు పంపించినప్పుడు — ఇది కొన్నాళ్ల కిందటి మాట — నా మనసులో వున్నది, మనకు అత్యంత అననుకూలమైన షరత్తులపై కొల్చాక్, దెనీకిన్‌లతో మనం శాంతి కుదుర్చుకోవాల్సిందని ప్రతిపాదించుతూ సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం మనదగ్గరకు పంపిన ప్రతినిధి బుల్లిట్, ఇంతకాలంనుండీ రష్యాలో చిందించుతూండబడిన కార్మిక కర్షక రక్తం మనకు ఎంత ప్రియతమమైనదంటే, కొల్చాక్ దెనీకిన్‌ల బలాలు లోలోపలనుండే విచ్ఛిన్నమై తీరుతాయనే మనం దృఢంగా నమ్మిన కారణాన షరతులు అత్యంత కఠినంగా వున్నప్పటికీ కూడా వాటిని అంగీకరించడానికే మనం సిద్ధంగా వున్నామని చెప్పాం. ఈ సంగతి మనం నిష్కపటంగా, దౌత్యతంత్రానికి సాంప్రదా

యమైన వాజాకు వైఖరిని సాధ్యమైనంత వరకు తగ్గించేసి చెప్పాం. ఇది విని, మనం తప్ప కుండా మోసగాళ్లమే అని వారు నిర్ణయించుకున్నారు. మనతో ముఖాముఖీ సంభాషణలను స్నేహభావంతో సాగించిన బుల్లిట్ స్వదేశం చేరుకోగానే ద్వేషమూ వైరమూ అతనికి ఎదురయే సరికి, అతనికి తన ఉద్యోగానికి రాజీనామా ఇవ్వక తప్పిందికాదు. బోల్షెవిక్‌లతో రహస్యంగా సానుభూతి కనబర్చుతున్నాడనే కారణంపైన, సామ్రాజ్యవాదుల ఆనవాయితీ అనుసరించి అతనినింకా జైలులో తోసేయకపోవడం చూస్తే నాకు ఆశ్చర్యంగానే వుంది. (నవ్వు. చప్పట్లు.) ఇంతకీ పర్యవసానమేమిటంటే, అననుకూలంగా వున్న శాంతినే ఆనాడు ప్రతిపాదించిన మనకి అంతకంటె మరింత అనుకూలమైన షరతులపైనే శాంతి లభించింది. దీనినుండి మనమొక చిన్న గుణపాఠం నేర్చుకున్నాం. మనం మారిపోయి కొత్త మనుషులం అవడం ఎంత అసంభవమో, పాతకాలపు దౌత్యతంత్రాన్ని మనం నేర్చుకోవడం కూడా అంత అసంభవమే అని నాకు తెలుసు; కాని దౌత్యతంత్రంలో ఈ కాలంలో మనం నేర్పినట్టి, ఇతర రాజ్యాలు మన దగ్గరనుండి ఒంటపట్టించుకున్నట్టి గుణపాఠాలు ఏ ఫలితమూ లేకుండా బొత్తుగా పరగడుపున పడిపోలేదు, వీరో వారో ఎవరో కొందరి మనస్సుల్లో అవి నాటుకుపోయే వుండాలి. (నవ్వు.) కాబట్టి శాంతి ప్రసాదించే దీవనలనే అన్నిటికంటెనూ రష్యన్ కార్మికులూ రైతులూ అమూల్యమైనవిగా పరిగణిస్తారనీ, కాని ఈ విషయమై వెనుకంజ వేయడంలో వారి ఓరిమికి కొంత హద్దు వుందనీ మనం చేసిన సూటి ప్రకటనకు, సామ్రాజ్య వాద యుద్ధమూ అంతర్యుద్ధమూ వారిపై మోపిన భారాలను ఒక్క గడియసేపు కాదుకదా ఒక్క క్షణమాత్రమైనా వారు మరచిపోరనే అపార్థం కల్పించబడింది. మన ఈ అనుస్మరింపును మన మహాసభ యావత్తూ, కార్మిక కర్షక రాశి యావత్తూ, రష్యాయావత్తూ ధ్రువపరుస్తుందనే, వ్యక్తీకరిస్తుందనే నేను నమ్ముతాను, ఈ అనుస్మరింపు బొత్తుగా జాడైనా లేకుండా ఎంతమాత్రమూ తుడుచుకుపోదనీ, దానిపట్ల ఎట్టి వైఖరి అవలంబించినప్పటికైనా సరే, పాత దౌత్యతంత్రపు అలవాట్లననుసరించి దీనిలో ఏదో దౌత్యతంత్రపు పితలాటకం ఎక్కడో వుందని అనుమానించినప్పటికైనా సరే, అది ఏదో ఒక పాత్రను నిర్వహించుతుందనే నా నమ్మకం.

కామ్రేడ్స్, మన అంతర్జాతీయ పరిస్థితి సమస్యను గురించి చెప్పనవసరమైనది ఇదే అని భావించుతున్నాను. ఒకానొక నిర్దిష్ట స్థాయి అస్థిర సమతాస్థితిని మనమిప్పుడు అందుకున్నాం. ఆర్థిక, సైనిక దృక్స్థానంనుండి చూస్తే, మనం భౌతికంగా అమిత బలహీనంగావే వున్నాం, కాని నైతికంగా — సహజంగా దీనిని అనిర్దిష్ట నైతిక సందర్భంలో కాకుండా, రాజ్యాలన్నిటి మధ్యనూ వర్గాలన్నిటి మధ్యనూ యథార్థంగా వున్న బలాబలాల పరిస్థితి అనే అర్థం చేసుకోవాలి — అందరికంటే మనమే బలంగా వున్నాం. ఇది ఆచరణవలన రుజువైంది, మాట

లలో కాకుండా చేతలలో రుజువుతూంది, ఇది అప్పుడే ఇంతకుముందు ఒక సారి రుజువైంది కూడా, కాగా చరిత్ర గమక ఒకానొక మలువు తిరిగిన పక్షంలో ఇదే అనేకసార్లు తిరిగి రుజువవుతుంది. కనుకనే మనం ఇలా అనుకుంటున్నాం: శాంతియుత నిర్మాణాన్ని ప్రారంభించిన మనం, దీనిని నిరంతరాయంగా కొనసాగించేందుకే మన సర్వశక్తులనూ వినియోగించుతాం. అదే సమయంలో, కామ్రేడ్స్, మీరు అప్రమత్తులై వుండండి, మన దేశరక్షణ పాటవాన్ని కాపాడుకొండి, ఎర్రసైన్యాన్ని మీ కంటిపాపలా చూసుకొండి, మన కార్మికుల కర్షకుల విషయంలోనూ, వారు సాధించుకున్న విజయాల విషయంలోనూ ఒక్క క్షణమాత్రపు బలహీనతనైనా సహించేందుకు మనకు హక్కు లేదన్న విషయం కూడా మీరు జ్ఞాపకం వుంచుకోండి. (హర్షధ్వానాలు.)

కామ్రేడ్స్, మన అంతర్జాతీయ పరిస్థితిలో అత్యంత ముఖ్యమైన విషయాలను మీకు సంక్షిప్తంగా తెలియపరచిన మీదట, మన దేశంలోనూ, పశ్చిమయూరప్‌లోని పెట్టుబడిదారీ రాజ్యాలలోనూ ఆర్థిక సంబంధాలు ఏ విధంగా రూపొందుతున్నాయో ఆ విషయం గురించి ఇక ఇప్పుడు ప్రస్తావిస్తాను. మనకిక్కడ అన్నిటికంటెనూ ఎక్కువ కష్టాన్ని కలిగించినది, పెట్టుబడిదారీ రాజ్యాలతో మనకు నిర్దిష్టమైన పరస్పర సంబంధాలు లేకపోవడాన్ని, వాటితో దృఢమైన ఆర్థిక సంబంధాలను స్థాపించుకుందుకు మనకు సాధ్యంకాకపోవడమే. ఇది వాటికి కూడా అసాధ్యమే అని ఘటనలు స్పష్టంగా చూపుతున్నాయి. కాని ఈనాడు మనం పరత్వార్థమనస్థితిలో లేము, కాగా ఇతర రాజ్యాలు మనమీద వహించుతూన్న శత్రుత్వాన్ని లెక్క చేయకుండానే, మన మనుగడను ఏ విధంగా సాగించుకోగల్గుతామా అనే మనం హెచ్చుగా ఆలోచించుకుంటున్నాం.

అయితే పెట్టుబడిదారీ విధాన పరిసరాల్లో సోషలిస్టు రిపబ్లిక్ ఒకటి అస్తిత్వం కలిగి వుండడమనే విషయాన్ని అసలు ఊహించుకుందుకేనా వీలవుతుందా? రాజకీయంగానూ, సైనికంగానూ ఇది అసాధ్యంగా కనబడింది. రాజకీయంగానూ సైనికంగానూ కూడా ఇది సాధ్యమే అని ఇప్పుడు రుజువైంది, ఇదప్పుడే ఒక వాస్తవవిషయమే అయింది. అయితే వర్తక సంబంధాల మాటేమిటి? ఆర్థిక సంబంధాల మాటేమిటి? వెనుకపడినట్టీ వ్యవసాయకంగా అస్తవ్యస్తంగా వున్నట్టీ రష్యాకీ, పురోగాములైనట్టీ పారిశ్రామికంగా అభివృద్ధి పొందినట్టీ పెట్టుబడిదారీ రాజ్యాల గ్రూపుకీ మధ్య సత్సంబంధమూ పరస్పర సహాయమూ — ఇవి సాధ్యమేనా? మనతో ఏ విధమైన ఆర్థిక సంబంధాలకూ అవకాశం లేకుండా మనచుట్టూ ముళ్లతీగెతో కంచె వేస్తామని వారు మనని బెదరించడం లేదా? "యుద్ధమంటే వాళ్ళు బెదిరిపోవడంలేదు, అందుచేత దిగ్బంధన వల్ల మనం వాళ్లను లొంగదీయాలి," అని వారు అంటున్నారు.

కామ్రేడ్స్, ఈ నాలుగేళ్లనుండీ ఎన్నో బెదిరింపులు, భయంకరమైన బెదిరింపులు మనం విన్నాం, అందుచేత ఎలాంటి బెదిరింపులన్నా ఇక మనకి భయం పోయింది. దిగ్బంధన విషయంలో, ఎవరికి — దిగ్బంధనకు గురి అయిన వారికా, లేక దిగ్బంధన ప్రయోగించిన వారికా — అది హెచ్చు హానికరం అనే విషయం మాత్రం ఇదమిద్ధంగా అనుభవంవల్ల ఇంకా తేలలేదు. ఇప్పుడు నడుస్తున్న ఈ సంవత్సర కాలంలో, అనగా నేను నివేదికను ఇవ్వగల్గుతూన్న కాలంలోని తొలి యేడాదిలో, నగ్నమైన సైనిక బలప్రయోగంనుండి మనకి సాపేక్షంగా ప్రాథమిక రూపంలోనే విశ్రాంతి కల్గిన విరామసమయమని చెప్పేందుకు వీలున్న ఈ కాలంలో మనకు గుర్తింపు లభించలేదనీ, మనను తిరస్కరించడమే జరిగిందనీ, మనతో సంబంధాలు శూన్యమని ప్రకటించబడిందనీ (అవి శూన్యమని బూర్జువా న్యాయస్థానాలు ప్రకటించితే ప్రకటించ వచ్చు గాక), అయినప్పటికీ అవి వున్నాయనీ అనుభవంవల్ల నిస్సంశయంగా తేలింది. ఈ నివేదిక సంవత్సరంలో, 1921 లో సాధించిన ప్రధాన విజయాలలో ఇది ఒకటి అని మీకు నివేదించడంలో నిస్సందేహంగా ఎట్టి అతిశయోక్తి కూడా లేదని భావించడంలో పొరపాటు చేయడంలేదనే నేను పరిగణించుతున్నాను.

విదేశ వ్యవహారాల ప్రజా కమిస్సారియట్ తొమ్మిదవ సోవియట్ల మహాసభకిచ్చిన నివేదిక మీకీవేళ అప్పుడే పంచిపెట్టబడిందో, లేక ఇంకా పంచిపెట్టబడనున్నదో నాకు తెలియదు. నా అభిప్రాయంలో ఈ నివేదికలో ఒక లోపం వుంది, అదేమిటంటే నివేదిక చాలా స్థూలంగా వుండి, మొదటినుంచి చివరవరకూ చదవడం అతి ప్రయాసకరంగా వుండడం. బహుశా ఇది నా వ్యక్తిగత బలహీనతే కావచ్చు, కాగా మీలో అత్యధికసంఖ్యాకవర్గమే కాకుండా, రాజకీయాల్లో ఆసక్తి కల్గిన ప్రతి ఒక్కరూ కూడా దీనిని, వెంటనే కాకపోయినా తరువాతైనా, చదువుతారనడంలో నాకేమాత్రమూ సందేహంలేదు. మీరు దానిని కడవెళ్లా చదవకపోయినప్పటికీ, దానిని పట్టుకుని ఒక సారి పుటలు తిరగవేసినప్పటికి కూడా, ఒక రకంగా క్రమసహితమైనట్టీ, శాశ్వతమైనట్టీ వర్తక సంబంధాలూ, ప్రతినిధివర్గాలూ, ఒడంబడికలూ వగైరాలను రష్యా ఒక విధంగా చెప్పాలంటే పెంచుకుందని తెలుసుకోవచ్చు. న్యాయశాస్త్రరీత్యా మనమింకా గుర్తించబడలేదు, నిజమే. దీనికింకా ప్రాముఖ్యత వుండనే వుంది, ఎందుచేతంటే నేనింతక ముందు చెప్పినట్టుగా అస్థిరమైన సమతాస్థితి తలకిందులయే ప్రమాదం, మనపై కొత్త దండయాత్ర ప్రయత్నాల ప్రమాదం, మరింత అధికమైంది; కాని ఏది ఎలా వున్నప్పటికీ వాస్తవవిషయం వాస్తవవిషయమే.

1921 లో — విదేశాలతో వర్తక సంబంధాలు స్థాపించుకున్న తొలి యేడాదిలో — మనం ఇతోధికమైన పురోగమనం సాధించుకున్నాం. మన ఆర్థికవ్యవస్థకు అన్నిటికంటెనూ అత్యంత ప్రధానమైన, లేదా అత్యంత ప్రధానమైన వాటిలో ఒకటైన, ప్రాతిపదికగా ఏర్పడు

తున్న మన రవాణా వ్యవస్థ మెరుగుపడడమే ఇందుకు కొంతవరకు కారణం. విదేశీయ ఎగుమతులకూ దిగుమతులకూ కూడా దీనితో సంబంధం వుంది. ఈ విషయమై కొన్ని సంఖ్యలను సంక్షిప్తంగా వివరించేందుకు అనుమతివ్వండి. మన కష్టాలన్నిటికీ, నమ్మశక్యంకాని కష్టాలన్నిటికీ కీలకం ఎందులో వుందంటే ఇంధనాల, ఆహార వస్తువుల వ్యవస్థలోనూ రైతాంగపు ఆర్థికవ్యవస్థలోనూ, మనమీద విరుచుకుపడిన కరువు, ప్రకృతి విపత్తులలోనే వుంది. దీనంతకీ రవాణా వ్యవస్థతో సంబంధం వుందన్న విషయం మనకు తెలిసినదే. దీన్ని గురించి మనం చర్చించాలి, కాగా ఆహార వస్తువుల, ఇంధనాల సంక్షోభాన్ని అధిగమించేందుకై మనం శక్తివంచనలేకుండా పాటుపడాలని పల్లెపట్టులనుండి వచ్చిన కామ్రేడ్లు తెలుసుకుని, తమతమ ప్రాంతాల్లో వున్న కామ్రేడ్లతో ఈ విషయాన్ని పదేపదే చెబుతూండడం ఎంతైనా అవసరం. మన రవాణా వ్యవస్థలో — విదేశాలతో సంబంధాలకు భౌతిక పరికరమైన రవాణా వ్యవస్థలో — ఇబ్బందులు ఇంకా కొనసాగుతూవుండడానికి ఈ సంక్షోభమే కారణం.

మన రవాణా వ్యవస్థలో ఈ యేడాది మనం తీసుకొచ్చిన ఆర్గనైజేషనల్ మెరుగుదలలవల్ల సత్ఫలితాలు లభించాయన్న విషయం నిస్సందేహం. 1920 లో మనం నదీ జలాలపై రవాణా చేసిన సరుకుకంటె 1921 లో రవాణా చేసిన సరుకు అత్యధికంగానే వుంది. 1920 లో ప్రతి నౌక చేసిన ప్రయాణం ఒక్కంటికి సగటు రవాణా 800 పూడ్-వెర్స్తలు అయివుండగా, 1921 లో ఇది 1000 పూడ్-వెర్స్తలకు అధికమైంది. ఆర్గనైజేషనులో మనం కొంతవరకు పురోగమించడం నిస్సందేహం. విదేశాలనుండి మనకు తొలిసారిగా సహాయం అందుతూన్న విషయాన్ని నేనిక్కడ చెప్పాల్సి వుంది. కొన్ని వేల రైల్వేఇంజన్లను మనం ఆర్డరు చేశాం, వీటిలో మొదటి 13 స్వీడన్‌నుంచీ, 37 జర్మనీనుంచీ మనకప్పుడే అందాయి. ఇది అత్యంత స్వల్పమైన ప్రారంభమే, అయినప్పటికీ ప్రారంభమే. మొత్తానికి మనం కొన్ని వందల నూనె టాంక్ వాగన్లను ఆర్డరు చేశాం, వీటిలో సుమారు 500 అప్పుడే 1921 లోనే ఇక్కడకు చేరాయి. వీటిని మనం ఎంతో అధిక ధరలకే కొంటున్నాం, అయినప్పటికీ పురోగామి దేశాలలోని అధికస్థాయి పరిశ్రమనుండి మనకు సహాయం లభించుతూందనే ఇది తెలియజేస్తూంది; ప్రతికరణశుద్ధిగా మనను ద్వేషించుతూన్నట్టి పెట్టుబడిదార్లే ఈ దేశాల్లో రాజ్యం చేస్తూన్నప్పటికీ, మన ఆర్థికవ్యవస్థను మనం పునరుద్ధరించుకుందుకు పెట్టుబడిదారీ దేశాలలోని అధికస్థాయి పరిశ్రమ మనకు సహాయంచేస్తూందనే ఇది తెలియజేస్తూంది. తమతమ దేశాల ప్రభుత్వాలద్వారా పెట్టుబడిదార్లందరూ ఐక్యపడుతున్నారు. ఈ దేశాల ప్రభుత్వాలు సోవియట్ రష్యాను de jure* గుర్తింపుకు సంబంధించిన సందర్భాల పరిస్థితులను గురించీ,

---

* న్యాయశాస్త్ర సమ్మతంగా — అనువాదకుడు.

బోల్షెవిక్ ప్రభుత్వం న్యాయసమ్మతమైన ప్రభుత్వమా కాదా అనే విషయం గురించీ తమ పత్రికల్లో నిరంతరమూ ప్రకటనలు ప్రచురించుతూనే వున్నాయి. అది న్యాయసమ్మతమైన ప్రభుత్వమే అనీ, కాని దానిని గుర్తించేందుకు వీలుపడదనీ సుదీర్ఘంగా దర్యాప్తులు చేసిన పిదప తేలింది. మనకింకా గుర్తింపు లభించలేదనే విచారకరమైన వార్తను మీకు తెలియజేయకుండా దాచిపెట్టి వుంచేందుకు నాకు ఎట్టి హక్కూ లేదు, అయినప్పటికీ వాణిజ్య సంబంధాలు అభివృద్ధి అవుతూన్న విషయం మాత్రం మీతో చెప్పితీరాలి.

ఈ పెట్టుబడిదారీ దేశాలన్నీ వాటి కిష్టమొచ్చిన అధికధరలను సిగ్గుబిడియాలు లేకుండా మన దగ్గరనుంచి రాబట్టుకునే స్థితిలో వున్నాయి, అధికధరలనిచ్చి వాళ్లదగ్గరనుంచి కొనుక్కుంటేగాని మనకి వీల్లేదు, అయినప్పటికీ వాళ్లు మన ఆర్థికవ్యవస్థకు సహాయమే చేస్తున్నారు. అయితే ఇలా ఎందుకు జరుగుతూంది? తమ చిత్తానికి వ్యతిరేకంగానూ, తమ పత్రికలు — వాటి సర్క్యులేషను దృష్ట్యానూ, మనమీద విరుచుకుపడడంలో అవి చూపుతూన్న బలమూ ద్వేషమూ దృష్ట్యానూ మన పత్రికలపై వాటిదే పైచేయి — విధివిరామం లేకుండా చేస్తూన్న పునశ్చరణకు విరుద్ధంగానూ వారీలా ఎందుకు చేస్తున్నారు? మనం నేరగాండ్రమని మనను తిట్టిపోస్తూన్నారు, అలా తిట్టిపోస్తూనే మనకు సహాయం చేస్తున్నారు. దీన్నిబట్టి ఆర్థికంగా వారు మనతో ముడిపడిపోయున్నారనే తేల్తూంది. బృహత్స్థాయిలో చూసుకుంటే, నేనిదివరకు చెప్పినట్టుగా, వాళ్లు వేసుకున్న లెక్కలకంటె మన లెక్కలే ఎక్కువ కచ్చితంగా వున్నట్టు తెల్తూంది. అందుకు కారణం, లెక్కలు కట్టేందుకు తెలివితేటలున్న మనుషులు వాళ్లకు లేరని కాదు — తత్‌వ్యతిరేకంగా, మనకున్న వారికంటె వాళ్లకే హెచ్చుమందున్నారు; అందుకు కారణం, వినాశానికి తీసుకుపోతూన్న పథాన పయనించుతూన్నప్పుడు కచ్చితంగా లెక్కలు కట్టడం అసాధ్యమే అవుతుంది. కనుకనే మన విదేశ వాణిజ్యం అభివృద్ధి చెందుతూన్నట్టు చూపే కొన్ని అంకెలను అదనంగా నేను నివేదించ తల్చుకున్నాను. నేను పేర్కొనబోయేవి కొద్ది అంకెలే, వాటిని సులువుగా జ్ఞప్తి వుంచుకోవచ్చు కూడా. 1918, 1919, 1920 సంవత్సరాలను మనం లెక్కలోకి తీసుకుంటే, మన మొత్తం దిగుమతులు 17 మిలియను పూడ్లు పైచిలుకు, కాగా 1921 లో 50 మిలియను పూడ్లు, అనగా కిందటి మూడేళ్ల మొత్తం దిగుమతులకంటె మూడు రెట్లు అధికమన్నమాట. మొదటి మూడేళ్లలోనూ మన మొత్తం ఎగుమతులు $2^1/_2$ మిలియను పూడ్లు, ఒక్క 1921 లోనే ఇవి $11^1/_2$ మిలియను పూడ్లు. ఈ అంకెలు అల్పాతిఅల్పమూ, తృణప్రాయమూ, హాస్యాస్పదమూ అయినంత చిన్నవన్నమాట; నాలుగు సంగతులూ తెలిసిన ఏ మనిషైనా సరే వీటిని చూసీచూడడంతో — ఇవి దారిద్ర్యానికి చిహ్నం అనేస్తాడు. ఇవి చెబుతూన్నదీ అంతే. అయినప్పటికీ కూడా ఇది ప్రారంభమే. కాగా అమాంతమూ మన పీక నులిమివేసే ప్రయత్నాలంటే ఏమిటో

స్వయంగా అనుభవించిన మనం, మనం మార్పుచెందకుండా వున్నంత కాలమూ మనతో ఎట్టి సంపర్కాన్నయినా సరే వారించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోబడుతాయనే బెదరింపులను ఏళ్ళ తరబడి వింటూన్న మనం, ఏది ఏమైనప్పటికీ వాళ్ల బెదరింపుల కంటెమా శక్తివంతమైనదేదో వుండడం మనం చూస్తున్నాం. ఏది ఏమైనప్పటికీ ఆర్థికాభివృద్ధి విష యంలో వారి అంచనా తప్పకాగా మనదే సరైనదవడం మనం చూస్తున్నాం. శ్రీకారం చుట్ట డమైంది. ఇక ఈ అభివృద్ధి ఎక్కడా ఆగిపోకుండా ముందుకు సాగిపోయేందుకు ఇప్పుడు మన దృష్టినంతనూ అందుపై లగ్నంచేసి, శక్తినంతనూ అందుకోసం వినియోగించి, అందుకోసమే అన్ని జాగ్రత్తలూ మనం తీసుకోవాలి.

1921 లో మనం సాధించిన పురోగతిని తెలిపేందుకు మరొక చిన్న దృష్టాంతం చూపిస్తాను. 1921 మొదటి పాదంలో దిగుమతుల మొత్తం రమారమి 3 మిలియను పూడ్లు, రెండవ పాదంలో 8 మిలియను పూడ్లు, మూడవ పాదంలో 24 మిలియను పూడ్లు. ఏది ఎలా వున్నప్పటికీ మనం మాత్రం ముందుకు సాగిపోతున్నాం. ఈ అంకెలు అల్పాతి అల్ప ములే, అయినప్పటికీ అవి క్రమేణ పెద్దవవుతున్నాయి. కాగా 1921 లో, మనకు మిక్కలి గడ్డు కాలంగా పరిణమించిన ఏడాదిలో, ఇవి ఎలా పెరిగాయో మనం చూశాం. మనకు కరువు ఎంతటి ఆపదను తెచ్చిపెట్టిందో, వ్యవసాయానికీ, పరిశ్రమలకూ, మన యావత్తు జీవితానికీ ఎంతటి దారుణ బాధలను ఇప్పటికి సహితమూ కల్గించుతూందో మీకు తెలుసును. అయితేనేం, మన దేశం, యుద్ధం మూలంగా ఎంత దారుణ వినాశాన్నో అనుభవించినట్టీ, అన్ని యుద్ధాల ఫలితంగానూ జార్ చక్రవర్తుల, పెట్టుబడిదార్ల దుష్పరిపాలన ఫలితంగానూ ఘోరవిపత్తులను భరించినట్టీ దేశమే అయినప్పటికీ, ఈనాడు మనం శత్రుచర్యలకు నిర్విరామంగా గురి అవుతూన్నప్పటికీ కూడా, మన పరిస్థితులను మెరుగుపరచుకుందుకు అవకాశాలను ఆవిష్కరించుతున్న పథాన మనం ముందుకు సాగిపోతున్నాం. ఇదీ మౌలికమైన అంశం. ఇందుచేతనే వాషింగ్టన్ కాన్ఫరెన్స్[31] గురించి మనం ఇటీవల విన్నప్పుడు, మనపై శత్రుత్వం వహించుతూన్న రాజ్యాలు రానున్న వేసవిలో రెండవ కాన్ఫరెన్స్‌ను తప్పక సమావేశపరచి, యథార్థమైన శాంతి షరతులను చర్చించేందుకై ఆ కాన్ఫరెన్స్‌కు జర్మనీ, రష్యాలను ఆహ్వానించాల్సి వుంటుందన్న వార్తను మనం విన్నప్పుడు, "మా షరతులు స్పష్టంగానూ, నిష్కర్షగానూ వున్నాయి, వాటిని మేము రూపొందించి ప్రకటించాం కూడా" అన్నాం మనం. మనమక్కడ ఎంతటి శత్రుత్వాన్ని ఎదు ర్కోవాల్సి వుంటుందో? ఈ విషయమై మనకెట్టి భ్రమలూ లేవు; కాని మనపై దిగ్బం ధన విధించిన వారి ఆర్థికస్థితి అభేద్యం కాదని మాత్రం రుజువైందని మనకు తెలుసు. మనపై శత్రుత్వం పూనిన ప్రభుత్వాలూ వర్గాలూ, అవి ఏవైనా సరే, వాటి అభీష్టాలూ, సంకల్పాలూ, నిర్ణయాలకంటెమా మరింత బలోపేతమైన శక్తి ఇంకొకటుంది. ఈ శక్తి — మనతో సం

బంధాలు పెట్టుకోవలసిందిగా నిర్బంధించుతూవున్నట్టి సాధారణ ప్రపంచ ఆర్థిక పరిస్థితులే. అవి ఈ మార్గాన పురోగమించుతూవున్న కొద్దీ, నేటి, 1921 సంవత్సరపు, నివేదికలో తృణ ప్రాయమైన అంకెలలో నేను మీకు సూచించిన అభివృద్ధి మరింత విస్తృతంగానూ మరింత శీఘ్రంగానూ స్పష్టమవుతుంది...

"ప్రావ్దా" నెం. 292,
డిసెంబరు 25, 1921

వి.ఐ. లెనిన్, "రచనలు", 4 వ రష్యన్ కూర్పు,
33 వ సంపుటి, పుటలు 124–129

సోవియట్ రిపబ్లిక్ అంతర్జాతీయ, ఆంతరంగిక పరిస్థితి

అఖిల రష్యా లోహకార్మికుల మహాసభలో కమ్యూనిస్టు సభ్యుల గ్రూపుకు ఇచ్చిన ఉపన్యాసంనుండి

మార్చి 6, 1922

...మన అంతర్జాతీయ రాజకీయ సమస్యలలో జినోవా[32] అగ్రస్థానం ఆక్రమించుతూనే వుందన్న సంగతి, కామ్రేడ్స్, సహజంగానే మీ కందరకూ తెలిసినదే. అది అలా అగ్రస్థానంలో వుంటూనే వుండడం న్యాయసమ్మతమేనా అని నాకు బాగా సందేహంగానే వుంది, ఎందుచేతంటే మనం "జినోవా" అని అన్నప్పుడల్లా, చాలా కాలం కిందటే అందరకూ తెలిసిన కాన్ఫరెన్స్, ఇటలీలో వున్న జినోవాలో జరగాల్సి వుండిన కాన్ఫరెన్స్ అనే మన ఉద్దేశ్యం. ఈ కాన్ఫరెన్స్ సమావేశమవడానికి జరగాల్సిన సన్నాహాలు ఇంచుమించు అన్నీ పూర్తిఅయాయి, కాని దురదృష్టవశాత్తూ పరిస్థితి ప్రస్తుతం ఎంత సందిగ్ధంగా వుందంటే, కాన్ఫరెన్స్ జరగేందుకు పెద్ద అవకాశాలే వున్నాయో, అసలు ఈ అవకాశాలు ఇంచుమించు లేనే లేవో అన్న సంగతి ఎవ్వరకీ తెలియడంలేదు (దాని ప్రారంభకులకూ, ఆర్గనైజర్లకూ సహితమూ తెలియదనే నాకు అనుమానంగా వుంది). ఏది ఎలా వున్నప్పటికీ మనలో మనం చెప్పుకోవడమే కాకుండా, కార్మికుల రైతుల రిపబ్లిక్ భవిష్యత్తు గురించి ఏ మాత్రం ఆసక్తి వున్నవారైనా సరే అట్టి వారందరితోనూ కూడా ఈ సందర్భంపై, అనగా జినోవా కాన్ఫరెన్స్ సమస్య విషయంపై, మొట్టమొదటునుండి కూడా మనం దృఢమైన స్థానమే తీసుకున్నామనీ, అది ఇప్పటికీ కూడా అంత దృఢంగానే వుందనీ మనం చెప్పాల్సి వుంది. కాగా ఇతరులు కొందరిలో దృఢత్వమే కాకుండా, అత్యంత ప్రాథమిక స్థిరచిత్తం సహితమూ, తమ ఉద్దేశాలను నెరవేర్చుకుందుకు అత్యంత ప్రాథమిక సామర్థ్యం సహితమూ లోపించిందంటే అది మన తప్పుకాదు. మనం జినోవాకు స్వాగతం చెబుతున్నామనీ, మనం అక్కడకు వెళ్తామనీ మొట్టమొదటునుండీ మనం ఉద్ఘాటించాం. మనమక్కడకు వర్తకులుగా వెళ్తామనీ, అందుకు కారణం పెట్టుబడిదారీ దేశాలతో

(అవి పూర్తిగా విచ్ఛిన్నం కాకుండా వున్నంత కాలమూ) వర్తకం మనకు నిర్నిబంధమైన ఆవశ్యకత అనీ, ఈ వర్తకానికి రాజకీయంగా అనువైన షరతులను గురించి అత్యంత సముచితంగానూ, అత్యంత లాభకరంగానూ వుండేటట్టుగా చర్చించేందుకనే, అంతకు మించి మరెందుకూ కాదనీ మనం భేషుగ్గా అర్థంచేసుకున్నాం, ఆ విషయాన్ని మనం ఏ విధంగానూ దాచలేదు కూడా. ఇది జినోవా కాన్ఫరెన్స్‌కు మొదటి ప్రణాళికను తయారుచేసి, కాన్ఫరెన్స్‌ను సమావేశపరచేందుకు పూనుకున్న పెట్టుబడిదారీ రాజ్యాల ప్రభుత్వాలకు తెలియని రహస్యమేమీ కాదు. వివిధ పెట్టుబడిదారీ దేశాలతో మనకు సన్నిహితసంబంధాలను కలుగజేస్తూన్నట్టి వర్తకపు ఒడంబడికల పరంపర నానాటికి మరింత సుదీర్ఘమవుతూందని ఈ ప్రభుత్వాలకు భేషుగ్గా తెలుసు; వాస్తవంగా కుదిరిన వర్తకపు బేరాల సంఖ్య పెరుగుతూనే వుంది; మన పరిశ్రమలోని వివిధశాఖలూ వివిధ విదేశ ప్రభుత్వాలూ భిన్నభిన్న రకాలుగా కలిసి ఏర్పడిన సమ్మేళనలతో అత్యంతస్వల్ప వివరాలు సహితమూ చర్చించి రూపొందించిన ఉమ్మడి రష్యన్-విదేశీయ వ్యాపారసంస్థల సంఖ్య ఈనాడు బ్రహ్మాండంగా పెరిగింది. కనుకనే జినోవాలో ఏదైతే ప్రధానంగా ప్రస్తావించబడనున్నదో దాని ఆచరణయోగ్యమైన ప్రాతిపదికను గురించి పెట్టుబడిదారీ రాజ్యాలకు బాగా తెలుసు. కాగా ఈ ప్రాతిపదికపై నానారకాల రాజకీయ సంభాషణలూ, ఊహలూ, యోచనలతో కూడిన ఒక దిబ్బ పైకట్టడపు నిర్మాణమైట్టయితే ఆ విధమైన నిర్మాణమే తమ ప్రయోజనాలకు ఉపయోగకరమని భావించినవారు ఆలోచించుకుని నిర్మించినట్టి తాసికమాసికలతో నిండిన పైకట్టడపు నిర్మాణమే అవుతుందని మనం అర్థంచేసుకోవాల్సే వుంటుంది.

సోవియట్ రాజ్యాధికారం ప్రాదుర్భవించిన తరువాత గడచినట్టి నాలుగేళ్లకు బాగా పైబడిన కాలంలో, బూర్జువా రాజ్యాల ప్రతినిధులైన పెద్దమనుషులు ఏనాడో కాలం చెల్లిపోయినట్టి బూర్జువా దౌత్యకళ నియమాల ప్రకారం ఆడుతూన్న దౌత్యతంత్రపు ఆటను సముచితంగా విలువకట్టగల్గేందుకు ఆచరణసిద్ధమైన అనుభవాన్ని సిద్ధాంతరీత్యా (దానితో మనకిప్పటికప్పుడే మంచి పరిచయమే ఏర్పడిందన్న సంగతి అటుండగా) చాలినంతగా మనం గడించామన్న విషయం వేరే చెప్పనవసరంలేదు. ఈ ఆటలో వున్న అసలు రహస్యం ఏమిటో మనకి భేషుగ్గా తెలుసు: దీనిలో వున్న ఆంతర్యం అంతా వర్తకం. బూర్జువా దేశాలకు రష్యాతో వర్తకంచేయక తప్పదు; వర్తక సంబంధాలను ఏదో ఒక రూపంలో స్థాపించుకొనని పక్షమందు, ఆ దేశాలలో ఇప్పటికే ప్రవేశించిన విచ్ఛిత్తి మరింత లోతుగా వ్యాపించుతుందని వాటికి తెలుసు. అవి సాధించిన ఘనవిజయాలు ఎలా వున్నప్పటికీ, ప్రపంచంలో వున్న వార్తాపత్రికలనూ టెలిగ్రాములనూ అవి నింపుతూన్నట్టి ఆద్యంతాలులేని బడాయిలు ఎలా వున్నప్పటికీ, వాటి ఆర్థికవ్యవస్థ ఎక్కడికక్కడికి ముక్కచెక్కలుగా విడిపోతూనే వుంది, కాగా మూడేళ్ళ సాగించి

ఇక వాళ్ళ్గ ఏడాది కూడా సాగించుతూన్న ప్రయత్న ఫలితంగానైనా, కొత్తదాని నిర్మాణం మాట అసలు చెప్పనే అవసరంలేదు, పాతదానినైనా పునస్థాపించడమనే అతిసరళమైన కర్తవ్యాన్ని అవి సాధించలేకుండా వున్నాయి, వర్తకం సాగించగల్గేందుకుగాను మూడు, నాలుగు, ఐదు దేశాలు (ఈ సంఖ్య ఎంతటి అసాధారణమైనదిగా పెద్దదంటే, ఒక ఒప్పందం కుదిరే అవకాశమే కష్టమై పోతూంది) కలుసుకుని ఒక సమ్మేళనాన్ని స్థాపించుకుందుకే అవి మూడు చెరువుల నీళ్ళూ తాగుతున్నాయి.

వర్తకంచేయడం ఎలాగో నేర్చుకుందుకు కమ్యూనిస్టులకు నిజంగా కొంతకాలం పడుతూందీ అంటేనూ, కాగా దీనిని నేర్చుకుందుకు ఇష్టమున్న ప్రతివారూ తొలుత కొన్నేళ్లపాటు ఎంతో అంత మొరటు పొరపాట్లే చేస్తారని అంటేనూ నేను అర్థంచేసుకోగలను; ఈ వ్యవహారానికి వారు కొత్త గనుక చరిత్ర వారిని క్షమించుతుంది కూడా. ఇందుకు మెదడు ఉసులుగా వుండేటట్టు చూసుకుంటూండాలి, అన్ని రకాల కమ్యూనిస్టు, ఇంతకంటెనూ బాగా చెప్పాలంటే రష్యన్ ఒబ్లోమొవిజమ్‌నూ[33], అంతేకాదు ఎన్నో ఇతరములను కూడా విసర్జించాలి. కాని ఈ వర్తకవ్యాపారాన్ని వందలాది సంవత్సరాలుగా సాగించుతూన్న తరువాతనూ, దీనిపైనే వారి సామాజిక జీవితమంతా నిర్మించబడినప్పుడూ, బూర్జువా దేశాల ప్రతినిధులు ఇప్పుడు దీనిని మరొకసారి కొత్తగా నేర్చుకోవాల్సి వుండడం చిత్రంగానే వుంది. మనకి మాత్రం ఇదేమంత చిత్రంగా వుండదు: సామ్రాజ్యవాద యుద్ధాన్ని మనకంటె వారే పొరపాటు అంచనా కట్టారని మనం ఆనాడే అన్నాం, మనకి ఆనాడే తెలుసు కూడా. ముక్కుకు సూటిగా ఏదుందో దాన్నిబట్టే వారు అంచనా కట్టారు, బ్రహ్మాండమైన విజయాన్ని వారు సాధించి మూడేళ్లు గడచినప్పటికీ కూడా, పరిస్థితులనుండి బైటపడే మార్గం వారికి కనపడడం లేదు.

యుద్ధాన్ని విలువకట్టడంలో మన అంచనాయే మరింత ప్రగాఢమైనదనీ, దాని వైరుధ్యాలూ విపత్తులయొక్క ఫలితం పెట్టుబడిదారీ రాజ్యాలు అనుకుంటూన్న దానికంటెనూ అపరిమిత వ్యాప్తిని కల్గివుంటుందనీ మనం, కమ్యూనిస్టులం అన్నాం. కాగా విజేతలైన బూర్జువా దేశాలను మనం బైటనుండే చూసి: "మన జోస్యాన్నీ, యుద్ధాన్నీ దాని అనుషక్తాలనూ విలువ కట్టడంలో మన అంచనానూ వారు తరుచుగా జ్ఞప్తికి తెచ్చుకుంటూంటారు" అన్నాం. మహారణ్యంలో, బహుశ నాల్గుకంటె తక్కువే వున్న దేవదారు వృక్షాల మహారణ్యంలో అవి తోవతప్పిపోతూన్న సందర్భం చూస్తూంటే మనకేమీ ఆశ్చర్యం వేయడంలేదు. కాని అదే సమయంలో: "పెట్టుబడిదారీ విధాన దేశాలు పెట్టుబడిదారీ విధాన దేశాలుగా వుంటూన్నంత కాలమూ వాటితో మనం వర్తకంచేసే తీరాలి" అంటాం మనం. వాటితో సంప్రతింపులకు మనం వర్తకులలాగా వాటి దగ్గరకు వెళ్తాం; మనం వాటితో సంప్రతింపులు జరపగల

మని పెట్టుబడిదారీ రాజ్యాలతో మనం కుదుర్చుకున్న వర్తకపు ఒడంబడికల సంఖ్యే, నానాటికీ పెరుగుతూన్న బేరాల సంఖ్యే రుజువుచేస్తోంది. వీటిపై సంతకాలు జరిగేవరకూ వీటిని మనం బయలుపెట్టకూడదు. పెట్టుబడిదారీ దేశపు వర్తకుడు ఒకడు మనదగ్గరకు వచ్చి: "మన సంభాషణలు పూర్తికావంత వరకు, ఈ విషయాలు మనలోనే వుండాలి సుమండీ," అని అన్నప్పుడు, వర్తకం దృష్ట్యా మనం అందుకు ఒప్పుకోక విధిలేదు, అది సహజమే. ఎన్ని ఒప్పందాలు సిద్ధమవుతున్నాయో మనకు తెలుసును — వాటి జాబితా ఒక్కటే ఎన్నో పుటలుంటుంది, దానిలో మోతుబరి ఫైనాన్షియల్ గ్రూపులతో అన్ని వివరాలూ చర్చించినట్టి ఆచరణయోగ్యమైన ప్రతిపాదనలు కొన్ని డజన్లున్నాయి. అయితేనేమి, దీని గురించి మనకెంత బాగా తెలుసునో జినోవాలో సమావేశమవుతూన్న మహారాజశ్రీ బూర్జువారాజ్యాల ప్రతినిధులకు కూడా సహజంగానే అంత బాగానూ తెలుసును; కడమ విషయాల సంగతి ఎలా వున్నా, ఈ దేశాల ప్రభుత్వాలకీ వాటి పెట్టుబడిదారీ కంపెనీలకీ వున్న సంబంధాలు మాత్రం సహజంగానే వెనుకటిలాగున వున్నట్టే నిలబడి వున్నాయి. ఈ సంగతి ఆ ప్రభుత్వాలకి తెలియకుండా పోయేటంత వరకూ వాటిలో క్రమశిక్షణ ఇంకా సడలిపోలేదు.

కాగా, జినోవాలో ఏం జరగబోదుందో వాటికే సరిగా తెలియదనే అభిప్రాయం పుట్టించేటట్టే, అవి కొత్తగా మళ్ళీ మరొక కుతంత్రం ఏదో ఆలోచించుతూన్నట్టూ, రష్యా ఎదుట కొత్త షరతులను తీసుకొచ్చి పెట్టి ప్రపంచాన్ని ఆశ్చర్యపరచబోతూన్నట్టూ వార్తలే విదేశాలనుండి వస్తూన్న టెలిగ్రాములలో ఎడతెరిపి లేకుండా మనకు ఎదురుపడుతూండడం కారణంగానే, మీ అనుమతి తీసుకుని వారితో (జినోవాలో లాయిడ్ జార్జితో స్వయంగానే చెప్పే అవకాశం కుదురుతుందనే నా ఆశ కూడా) ఇలా చెప్పాలనుకుంటున్నాను: మీరీలా చేయడంవల్ల ఎవ్వరకీ ఆశ్చర్యం కల్గడంలేదు. ఓ పెద్దమనుషుల్లారా, మీరు వర్తకులు — వర్తకం మీకు బేషుగ్గా తెలుసు. వర్తకం అంటే ఏమిటో మేము ఇప్పుడిప్పుడు నేర్చుకుంటున్నాం. మా వర్తకపు సరళి మొరటుగా వుంటుంది. కాని మాదగ్గర డజన్లకొద్దీ వున్నాయి ఒడంబడికలూ, ఒడంబడిక ముసాయిదాలూనూ; మేం ఎలా వర్తకం చేస్తున్నామో, ఎటువంటి వ్యవహారాలను ఎటువంటి షరతులతో మేం కుదుర్చుకున్నామో, కుదుర్చుకోబోతున్నామో వీటిని బట్టి మీకు తెలుస్తుంది. ఇకపోతే, పత్రికల్లో — ఎవరినో కొందరిని హడలుగొట్టేందుకని పడుతూన్నట్టి నానారకాల వార్తలూ — మమ్మల్నేదో పరీక్ష చేయబోతారంటూ పడుతూన్నట్టి నానారకాల వార్తలూ — చదువుకుని మేం లోలోపల నవ్వుకుంటూంటాం. మేమిదివరకే చూశాం కావలసినన్ని బెదరింపులు, తన ఆఖరి ధరను చెబుతూ తలుపు దుభీమని మూసేందుకు సిద్ధపడుతూన్నట్టి వర్తకుడి బెదరింపులకంటె గట్టి బెదరింపులనే, ఇంచుమించు వర్స ప్రపంచాన్నీ తమ గుప్పిట్లో పెట్టుకున్నట్టి మిత్రరాజ్యాల ఫిరంగి బెదరింపులనే చూశాం మేం.

ఈ బెదరింపులకి మేమేమీ హడలిపోవడంలేదు. ఓ పెద్దమనుషుల్లారా, యూరపీయన్ దౌత్య తంత్రజ్ఞుల్లారా, ఇది మాత్రం మరచిపోకండి!"

మన దౌత్యతంత్ర ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలనీ, మన పేరుకు మాటరాకుండా వుండాలనీ మనమేమీ పాకులాడ్డంలేదు, బూర్జువా రాజ్యాలకి వీటికంటె ముఖ్యమైనది మరొకటి లేదు. ఈ బెదరింపులను గురించి మనం అధికారయుతంగా అసలు మాటాడేమాటాడం. అయినప్పటికీ వాటిని మనం మరచిపోకూడదు. వ్యవధానానికి మద్దతు ఇచ్చినట్టి అత్యంత శక్తివంతములైన ఆ రాజ్యాలన్నిటి కూటమికి వ్యతిరేకంగా కార్మికుల రైతుల ప్రభుత్వాన్ని రక్షించేందుకు తాను యుద్ధంచేశానన్న విషయాన్ని మన కార్మికులలో ఏ ఒక్కడూ, మన రైతులలో ఏ ఒక్కడూ మరచిపోడు, మరచిపోజాలడు, ఎన్నటికీ మరచిపోలేడు కూడానూ. కొల్చాక్‌లతోనూ, దెనీకిన్‌లతోనూ కొన్ని సంవత్సరాల పాటుగా ఈ ప్రభుత్వాలు చేసుకున్న ఒడంబడికలు ఒక బొత్తికి బొత్తి మనదగ్గర వున్నాయి. వీటి ప్రచురణ జరిగింది, వీటిని మనం ఎరుగుదుం, ప్రపంచం అంతా ఎరుగును. మరి, అక్కడికేమిటో మనమందరమూ వెర్రి నాయులమై దీనినంతనీ మరచిపోయినట్టుగా, అసలు విషయానికి మెరుగుపూత పూసి ఈ ముసిముసి నవ్వులాటెందుకు? ఈ రాజ్యాలపై తాను యుద్ధంచేశాననీ, అవి తనను ఓడించ లేకపోయాయనీ ప్రతి కార్మికుడూ ప్రతి రైతూ ఎరుగును. మరలాంటప్పుడు, బూర్జువా రాజ్యాల ప్రతినిధులైన ఓ పెద్దమనుషుల్లారా, మీకు సరదాగా వుండీ, మీకున్న కాగితాన్నీ (మీకు అవసరమైనదానికంటేనూ బోలెడుంది మీకు), మీకున్న సిరానూ దండగపెట్టి, మీ టెలిగ్రాఫు లైన్లమీదనూ మీ రేడియో స్టేషన్లమీదనూ వాటికి మించిన భారాన్ని మోపి: "రష్యాని పరీక్ష చేయబోతున్నాం," అని ప్రపంచానికంతటికీ చాటిచెప్పాలనే మీకు వుంటే, సరే కానివ్వండి, ఎవరు నెగ్గుతారో మేమూ చూస్తాం. అప్పుడే మమ్మల్ని పరీక్ష చేయడమూ అయింది, మాటలతో కాదు, బేరసారాలతో కాదు, రూబుళ్లతో కాదు — దుడ్డుకర్రలతో పరీక్ష. మేము ఎంతటి దుర్భర బాధలనూ, రక్తసిక్తమైన గాయాలనూ అనుభవించామంటే, మమ్మల్ని మేముకాదు అనాల్సింది, మా శత్రువులు అనాలి: "దెబ్బలు తిన్నవాడు ఒకడు దెబ్బలు తినని వాళ్లిద్దరితో సమానం," అని.

దీనికి మనం సైనిక రంగంలో అర్హులమయాం. ఇకిప్పుడు వాణిజ్యరంగంలో, నిజంగా చెప్పాలంటే, మాకు, కమ్యూనిస్టులకు, తక్కువ దేహశుద్ధి అవడం విచారకరమే కాని ఈ లోపం కాస్తా అద్యతన భావిలోనే వెనుకటంత విజయవంతంగానూ తీరిపోతుందనే ఆశిస్తున్నాను.

ఈ విషయాలను జినోవాలో లాయిడ్ జార్జితో స్వయంగా మాట్లాడి, శుష్కవచనాలతో మమ్మల్ని జడిపించడానికి ప్రయత్నించడంవల్ల ఏమీ ఫలితం వుండదనీ, ఎందువల్లంటే అలా జడిపించేవారి ప్రతిష్ఠే దెబ్బతింటుందనీ చెప్పగల్గుతానని ఆశించుతున్నాననీ ఇంతకు

ముందున్నాను. ఇందుకు గత కొద్ది నెలలనుండీ నన్ను రాజకీయ వ్యవహారాల్లో ప్రత్యక్షంగా పాల్గొననీయకుండా చేస్తూవున్నట్టే, నేను నిర్వర్తించవలసినదిగా నాకు ఒప్పజెప్పిన సోవియట్ విధిని నెరవేర్చడానికి కేవలమూ అశక్తుణ్ణిగా చేసివేస్తున్నట్టే ఈ అనారోగ్యం అవరోధంగా ఏర్పడదనే ఆశిస్తున్నాను. ఇక కొద్ది వారాల్లోనే నా ప్రత్యక్ష విధులను నేను తిరిగి నెరవేర్చ గల్గుతానని భావించేందుకు తగిన కారణం వుందనే నేను అనుకుంటున్నాను. కాని తాము అప్పుడే ఒక అంగీకారానికి వచ్చామని సర్వప్రపంచానికీ ప్రకటించిన విషయమ్మై కొద్ది వారాల్లోనే ఈ ముగ్గురు నలుగురూ ఒక అంగీకారానికి రాగల్గుతారా? అలా రాగల్గుతారని నేను నమ్మడంలేదు. అలా రాగల్గుతారని ప్రపంచంలో ఎవ్వరూ నమ్మడంలేదనీ, అంతెందుకు, ఆ సంగతి వారికే అసలు తెలియడం లేదనీ నేను చెప్ప సాహసిస్తున్నాను, కారణమేమంటే ప్రపంచాన్నంతనూ తమ గుప్పిట్లో పెట్టుకున్న ఈ విజేత రాజ్యాలు కాన్ నగరంలో సమావిష్టమైనప్పుడు[34] ఎన్నిసార్లో — ఆ సంఖ్యకు ఒక అంతమంటూ లేదు, దాన్ని చూసి యూరపియన్ బూర్జువా పత్రికలు సహితమూ నవ్వుతున్నాయి — ప్రాథమిక సమావేశాలు జరిపిన తరువాత కూడా వాటికేమి కావాలో అవి చెప్పలేక పోయాయి...

"ప్రావ్ద,"
నెం. 54,
మార్చి 8, 1922

వి.ఐ. లెనిన్, "రచనలు",
4 వ రష్యన్ కూర్పు, 33 వ సంపుటి,
పుటలు 186–191

పదకొండవ ఆర్. సి. పి. (బి.) కాంగ్రెస్‌కు ఆర్. సి. పి. (బి.) సెంట్రల్ కమిటీ ఇచ్చిన రాజకీయ నివేదికనుండి

మార్చి 27, 1922

(హర్షధ్వానాలు.) కామ్రేడ్స్! సెంట్రల్ కమిటీ రాజకీయ నివేదికను ఏడాది మొదటినుండి కాకుండా ఏడాది చివరినుండి ప్రారంభించేందుకు అనుమతివ్వవలసినదిగా మిమ్ము కోరుతున్నాను. ప్రస్తుతం రాజకీయ సమస్యలన్నిటిలోనూ అత్యవసర సమస్య జినోవాయే. కాని దీనిపై మన పత్రికల్లో అప్పుడే బోలెడంత చర్చ జరిగిన కారణంగానూ, దీనిపై చెప్పవలసిన ముఖ్యవిషయాలను గురించి అచ్చులో వెలువడిన మార్చి 6వ తేదీ నా ఉపన్యాసంలో నేను అప్పుడే వివరించి వుండిన కారణంగానూ, ఏవైనా ప్రత్యేక వివరాలను గురించి చెప్పవలసినదిగా మీరు కోరితేనే తప్ప, దీనిపై సవిస్తరంగా ప్రస్తావించకుండా వుండేందుకు మీరు అనుమతించాల్సిందని కోరుతున్నాను.

జినోవా గురించి మొత్తంమీద మీకంతా తెలియనే తెలుసు, పత్రికలు దీనికే హెచ్చు స్థలం ఇచ్చాయి — సాధారణంగా మన నిర్మాణానికీ, ప్రత్యేకంగా ఆర్థిక నిర్మాణానికీ కావలసినట్టి యథార్థమైన, ఆచరణయోగ్యమైన తక్షణావసరాలకు భంగం కల్గేటంతగా మరీ అధికస్థలమే ఇచ్చాయనే నా అభిప్రాయం. యూరప్‌లోనూ, అనగా అన్ని బూర్జువా దేశాల్లోనూ జినోవా గురించే అదే పనిగా బుర్రకి వ్యావృత్తి కల్గించడమూ మాటల మూటలతో బుర్ర నిండా కుక్కడమూ అంటే మహా సరదా. కాని ఈ మాటు (ఈ ఒక్క మాటే కాదనుకోండి) వాటిని చూసి మనం అనుకరిస్తున్నాం, మరీ అతిగా అనుకరిస్తున్నాం.

సెంట్రల్ కమిటీలో సభ్యులం మేము చాలా జాగ్రత్త తీసుకుని మన దౌత్యతంత్రజ్ఞులలో శ్రేష్ఠులను ఎంచి ఒక ప్రతినిధివర్గాన్ని నియమించామనే చెప్పగలం (సోవియట్ రిపబ్లిక్ మనుగడ ప్రారంభించిన మొదట్లో కంటె ఇప్పుడు సోవియట్ దౌత్యతంత్రజ్ఞులు కాస్త మంచి సంఖ్యలోనే వున్నారు మరి). జినోవాకి వెళ్తున్న దౌత్యతంత్రజ్ఞులకు విపులమైన ఆదేశాలనే రూపొందించాం, అతి విపులమైన వివరాలతో సహా వున్నట్టి ఆదేశాలనే రూపొం

దించాం, వీటిని అనేకసార్లు చర్చించాం, సుదీర్ఘంగా చర్చించాం. ఏవిధంగా చూసినా ఇక్కడున్న ప్రశ్న — యుద్ధం అని నేననడంలేదు, ఎందుచేతంటే ఆ పదం అపార్థానికి దారితీయవచ్చు, కాని ఏది ఏమైనప్పటికీ ఇక్కడున్న ప్రశ్న పోటీ అనే అనాలి. జినోవా కాన్ఫరెన్స్‌ని భగ్నం చేయడంవైపే మొగ్గుచూపుతూన్నట్టి ఇతర ధోరణులకంటెనూ అసాధారణ బలాన్నీ, ఎన్నోరెట్లు అధిక శక్తినీ కల్గిన ధోరణి ఒకటి బూర్జువా శిబిరంలో వుంది. ఏది ఏమైనప్పటికీ జినోవా కాన్ఫరెన్స్ జరగాలని కోరుతూన్నట్టీ, అది సమావేశమయేటట్టు ప్రయత్నించుతూన్నట్టీ ఇతర ధోరణులు కూడా ఆ శిబిరంలో వున్నాయి. కడపట పేర్కొన్న ధోరణులదే ఇప్పుడు పైచేయి అయింది. ఇక చిట్టచివరకు, బూర్జువా దేశాలన్నిటి శిబిరంలోనూ, రెండవ ఇంటర్నేషనల్‌తోనూ రెండున్నర ఇంటర్నేషనల్‌తోనూ కూడా మనం పూర్తిగా చేర్చతగినట్టి పాసిఫిజం ధోరణి అని చెప్పదగిన ధోరణి ఒకటి ఉంది. ఒక వరుసకి వరుస పాసిఫిస్టు ప్రతిపాదనలను సమర్థించుతూ, ఏదో ఒక రకమైన పాసిఫిస్టు స్వభావం కల్గిన విధానాన్ని రేఖామాత్రంగా చిత్రించయత్నిస్తూన్నది ఈ బూర్జువావర్గ శిబిరమే. ఈ పాసిఫిజంపై కమ్యూనిస్టులంగా మనకు నిష్కర్షయైన అభిప్రాయాలున్నాయి, వాటిని ఇక్కడ వివరించడం అనావశ్యం. మనం జినోవాకి వెళ్తున్నామూ అంటే కమ్యూనిస్టులుగా వెళ్లడంలేదనీ, వర్తకులుగా వెళ్తున్నామనీ స్పష్టంగా తెలుస్తూనే వుంది. మనకి వర్తకం అవసరం, వాళ్లకీ వర్తకం అవసరమే. వర్తకం మనకి లాభసాటిగా వుండాలని మనం కోరుకుంటాం, వాళ్లకి లాభసాటిగా వుండాలని వాళ్లు కోరుకుంటారు. ఈ పోరాటం ఎలా పరిణమించుతుందో, అధమపక్షం కొంత మేరకైనా మన దౌత్యతంత్రజ్ఞుల నేర్పుపై ఆధారపడుతుంది.

వర్తకులంగా మనం జినోవా వెళ్లడంలో, సమస్యను యుద్ధ మార్గాన పరిష్కరించడం వైపు మొగ్గుచూపే బూర్జువా శిబిర ప్రతినిధులతోనో, లేక — ఎంతగా కరడుకట్టిన రకం పాసిఫిజమైనా సరే, కమ్యూనిస్టు దృక్‌స్థానంనుండి చేసిన రవంత విమర్శకైనా నిలబడలేకపోయినప్పటికీ కూడా — పాసిఫిజంవైపు మొగ్గుచూపే బూర్జువా శిబిర ప్రతినిధులతో మనం వ్యవహారం సాగించాల్సి వుంటుందనేది మనకి, సహజంగానే, చాలా ముఖ్యమైన విషయమే అవుతుంది. ఆచరణీయమైన లక్ష్యాలను సాధించుకుందుకు ఈ భేదాన్ని గ్రహించి, తదనుగుణ్యంగా తన ఎత్తుగడలను మార్చుకోలేని వర్తకుడు నిజంగా వర్తకుడేకాదు.

వర్తకాన్ని విస్తృతపరచడమూ, దానిని మరింత సువిశాలంగానూ మరింత విజయవంతంగానూ అభివృద్ధి పొందేందుకు అనుకూల పరిస్థితులను స్థాపించడమూ — ఆచరణీయమైన ఈ లక్ష్యాల కోసం మనం జినోవాకి వెళ్తున్నాం. కాని జినోవా కాన్ఫరెన్స్ జయప్రదమౌతుందని మనమేమీ హామీ ఇవ్వలేం. ఆ విషయమై మనం పూచీపడడం కేవలం హాస్యాస్పదమూ, అసందర్భమే అవుతుంది, అయినప్పటికీ ప్రస్తుతం జినోవా ఇవ్వజూపుతూన్న అవకా

శాలను అతి విదానంగానూ అతి జాగ్రత్తగానూ విలువకట్టి చూచిన తరువాత కూడా, మన ఈ లక్ష్యాన్ని సాధించుకుంటామని చెప్పడంలో ఎట్టి అతిశయోక్తి లేదనే నేననుకుంటాను.

సంప్రతింపులలో రెండవ పక్షంవారు తగినంత గడుసుగా వుండి, మరీ మూర్ఖత చూపకుండా వుంటే జినోవా ద్వారా, మూర్ఖతే వారి బుర్రకెక్కితే మాత్రం, జినోవా లేకుండానే — ఎలాగైతేనేమి మన లక్ష్యాన్ని మనం సాధించుకుంటాం!

గత కొద్ది సంవత్సరాలలోనూ నిశితంగా బయటపడినట్టుగా, అన్ని పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలు — అత్యంత అవసరమూ, అత్యావశ్యకమూ, అమిత ఆచరణీయమూ అయిన ప్రయోజనాలు — రష్యాతో వర్తకం అభివృద్ధి చెందాలనీ, సక్రమంగా జరగాలనీ, విస్తృతపడాలనీ వాంఛించుతున్నాయి. అటువంటి ప్రయోజనాలు నిజంగా వుండబట్టే, వాటిని గురించి పోట్లాడుకోవచ్చు, తగవులాడుకోవచ్చు, రకరకాల జట్లుగా విడిపోయినా విడిపోవచ్చు — బహుశ విడిపోయేందుకు దారితీయడమే సంభవమేమో కూడా — అయినప్పటికీ చిట్టచివరకు మౌలికమైన ఈ ఆర్థికావసరమే తను బాటను తానే వేసుకుంటుంది. కాగా ఇలా జరుగుతుందని ఏ ఆదుర్దా సహితమూ పడనవసరంలేకుండానే మనం నమ్మవచ్చుని నేననుకుంటాను. ఇందుకు ఎంతకాలం పడుతుందో నేనేమీ హామీ ఇవ్వలేను; ఫలితం ఇదమిద్ధంగా వుంటుందనీ నేను హామీ ఇవ్వలేను, కాని ఈ సమావేశంలో మాత్రం సోవియట్ రిపబ్లిక్కూ, కడమ యావత్తు పెట్టుబడిదారీ ప్రపంచమూ మధ్య సక్రమమైన వర్తక సంబంధాల అభివృద్ధి మరింత ముందుకు సాగిపోవడం అనివార్యమనే విషయాన్ని ఒక మోస్తరుగా విశ్వసనీయంగానే మనం చెప్పవచ్చు. ఇది జరిగేముందు ఎట్టి అంతరాయాలు సంభవించేందుకు అవకాశం వుండవచ్చునో, దాని గురించి నా నివేదికలో వేరొక సముచిత భాగంలో ప్రస్తావిస్తాను; కాని ప్రస్తుతానికి మాత్రం జినోవా విషయమై చెప్పవలసినదంతా చెప్పాననే నేను భావిస్తున్నాను.

ఆర్.సి.పి. సెంట్రల్ కమిటీ, ప్రచురణ విభాగం, మాస్కో, వెలువరించిన "పదకొండవ రష్యన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షెవిక్‌ల) మహాసభ పదానువద నివేదిక" అనే పుస్తకంలో 1922 లో ప్రచురించబడింది.	వి.ఐ. లెనిన్, "రచనలు", 4 వ రష్యన్ కూర్పు, 33 వ సంపుటి, పుటలు 235–237

జెనోవా కాన్ఫరెన్స్ ప్రతినిధివర్గపు నివేదికపై అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీసుకున్న నిర్ణయపు ముసాయిదా

యొప్ఫే ఇచ్చిన నివేదికపై అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానాన్ని ఇంచుమించు ఈ కింది విధంగా రూపొందించవచ్చును:

1. దేశంపై దాస్యపు గాటిని మోపేందుకూ ప్రైవేటు ఆస్తిని పునరుద్ధరించేందుకూ చేయబడిన ప్రయత్నాలను ప్రతిఘటించుతూనే, ఆర్.ఎస్. ఎఫ్. ఎస్. ఆర్ యొక్క సంపూర్ణసార్వభౌమత్వంపైన తన స్థానం తీసుకోవడంలోనూ, జర్మనీతో సంధి కుదుర్చుకోవడంలోనూ అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధివర్గం తన కర్తవ్యాన్ని సరిగా నిర్వర్తించింది.

2. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితి ఈ కింది స్వభావాలను కనబరుస్తోంది:

— రాజకీయం: శాంతి లేకపోవడమూ, కొత్త సామ్రాజ్యవాద యుద్ధాల ప్రమాదమూ [ఐర్లండ్; ఇండియా; చైనా, ఇంకా ఇతర దేశాలు; బ్రిటన్ ఫ్రాన్సుల మధ్యనూ, జపాన్ సంయుక్త రాష్ట్రాల మధ్యనూ సంబంధాలు తీవ్రమవడం, వగైరా వగైరా ((ఇంకా హెచ్చు విపులంగా))].

3. — ఆర్థికం: యుద్ధం మూలంగా (=దోపుడు) బ్రహ్మాండమైన శక్తినీ ధనాన్నీ సంపాదించుకున్న "విజేత" దేశాలు యుద్ధం అంతమై మూడున్నరేళ్లు గడచినప్పటికీ కూడా వెనుకటి పెట్టుబడిదారీ సంబంధాలనైనా పునస్థాపించలేకపోయాయి [చెలామణీ అస్తవ్యస్తము; వెర్సైయిల్స్ సంధి నెరవేర్చబడకపోవడమూ, నెరవేర్చడం అసాధ్యమవడమూ, సంయుక్త రాష్ట్రాలకు అప్పులు చెల్లించకపోవడమూ, వగైరా, వగైరా — (ఇంకా హెచ్చు విపులంగా)].

4. కనుక, ఆస్తి వ్యవస్థలు రెండింటి (పెట్టుబడిదారీ లేదా ప్రైవేటు ఆస్తి, ఇంతవరకూ ఆర్. ఎస్. ఎఫ్. ఎస్. ఆర్‌లో మాత్రమే అంగీకరించబడినట్టి కమ్యూనిస్టు ఆస్తి) సరిసమానతనూ కాన్ తీర్మానాల[35] 1 వ నిబంధన గుర్తించినందువల్ల, మొదట పేర్కొనబడిన ఆస్తి వ్యవస్థ విచ్ఛిత్తినీ దివాళాకోరుతనాన్నీ, దీనికీ తరువాత పేర్కొనబడిన ఆస్తి వ్యవస్థకూ మధ్య సరిసమానత ప్రాతిపదికపైన ఒప్పందం అనివార్యతనూ ఈ నిబంధనకు, పరోక్షంగానే అయినప్పటికీ, గుర్తించక తప్పిందికాదు.

5. కాన్ షరతులలో ఇతర నిబంధనలూ, జినోవాలో సమావేశమైన రాజ్యాల మెమొరాండములూ దీనికి విరుద్ధంగా వున్నాయి, అందుచేత వాటికి జీవంలేనట్లు అవే ఒప్పుకుంటున్నాయి.

6. ఆస్తి వ్యవస్థలు రెండింటి మధ్యనూ నిజమైన పరిసమానత్వం — అధమపక్షం ఒక తాత్కాలిక స్థితిగానైనా సరే, ప్రపంచం యావత్తూ ప్రైవేటు ఆస్తిలోనుంచీ, ఇది ఉత్పన్నంచేసే ఆర్థిక అస్తవ్యస్తంలోనుంచీ, యుద్ధంలోనుంచీ బయటకు వచ్చేసి అంతకంటె ఉన్నత రూపంలోకి వెళ్లనంత కాలమూ — ఒక్క రపాల్లో సంధిలోనే కనబడుతూంది. కనుకనే, అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ:

కష్టాల్లోనుంచీ అస్తవ్యస్తంలోనుంచీ, యుద్ధాల ప్రమాదంలోనుంచీ బయటపడేందుకు ఒక్కటే సరైన మార్గంగా (రెండు ఆస్తి వ్యవస్థలూ, అందులో ఒకటైనట్టి, కాలం చెల్లిపోయిన పెట్టుబడిదారీ ఆస్తి వుంటూవున్నంత కాలమూ) రపాల్లో సంధికి స్వాగతం చెబుతూంది;

పెట్టుబడిదారీ రాజ్యాలతో ఆర్.ఎస్.ఎఫ్.ఎస్.ఆర్‌కి వుండే సంబంధాలకు ఒక ప్రమాణంగా కేవలమూ ఈ సంధి దృష్టాంతాన్నే గుర్తించుతూంది;

— ఈ భావంతో అనుగుణమైన విధానాన్నే పాటించాల్సిందిగా ప్రజా కమిస్సార్ల కౌన్సిల్‌నూ, విదేశీవ్యవహారాల ప్రజా కమిస్సారియట్‌నూ ఆదేశించుతూంది;

— ఆర్.ఎస్.ఎఫ్.ఎస్.ఆర్‌లో సమాఖ్య సభ్యులుగా చేరిన అన్ని రిపబ్లిక్‌లతోనూ ఈ ఒప్పందం ధ్రువపర్చాల్సిందిగా అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను ఆదేశించుతూంది;

— ఆర్.ఎస్.ఎఫ్.ఎస్.ఆర్ శ్రమజీవిరాసులకు మరీ ప్రత్యేకమైన లాభాలు, వగైరాలను తెచ్చిపెట్టే అసాధారణ పరిస్థితులలోనే దీనినుండి, అనగా రపాల్లో దృష్టాంతపు సంధి నుండి మళ్లింపును అనుమతించాల్సిందిగా విదేశవ్యవహారాల ప్రజా కమిస్సారియట్‌నీ, ప్రజా కమిస్సార్ల కౌన్సిల్‌నీ ఆదేశించుతూంది.

రచన:
15 లేక 16, మే 1922

1950 లో వెలువడిన
వి.ఐ. లెనిన్ "రచనలు"
4 వ రష్యన్ కూర్పు
33 వ సంపుటి
319—320 పుటలలో
తొలి సారి ప్రచురించబడింది.

వి.ఐ. లెనిన్, "రచనలు",
4 వ రష్యన్ కూర్పు,
33 వ సంపుటి,
పుటలు 319—320

"OBSERVER", "MANCHESTER GUARDIAN" పత్రికల విలేకరి ఫార్బ్‌మాన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ

1. ప్రశ్న. మాస్కోలో హెర్రియోకి ఇచ్చిన స్వాగతాన్నీ, ఫ్రెంచి-రష్యన్ సంప్రతింపులనూ[37] రష్యన్ వ్యతిరేక పత్రికలు సోవియట్ రష్యా వైదేశిక విధానంలో ఒక నిష్కర్షయైన మార్పుగా ప్రదర్శించుతున్నాయి.

ఇది నిజమేనా? సమీపప్రాచ్యంలో బ్రిటన్ అనుసరిస్తూన్న విధానాన్ని ఒక సవాలుగా రష్యా పరిగణించుతూన్నదీ, బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఫ్రాన్సుతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుందుకు రష్యా సిద్ధంగా వున్నదీ నిజమేనా?

సమాధానం. మాస్కోలో హెర్రియోకి ఇచ్చిన స్వాగతాన్నీ, ఫ్రెంచి-రష్యన్ సంప్రతింపులనూ సాధారణంగా రష్యా విధానంలోనూ, ప్రత్యేకంగా బ్రిటన్‌కు వ్యతిరేకంగానూ ఒక మార్పుగానైనా కూడా ప్రదర్శించడం కేవలమూ తప్పు అనే నేను భావించుతున్నాను. మాస్కోలో హెర్రియో కిచ్చిన స్వాగతాన్నీ, ఈనాడు సాధ్యమూ సంభవమూ అయినట్టి, నేను విశ్వసించుతూన్నట్టుగా అత్యవసరమైనట్టి ఫ్రాన్సుతో సన్నిహితత్వపు దిశగా, లేదా సంప్రతింపుల దిశగా తీసుకున్న చర్యనూ మేము నిస్సందేహంగా అతి విలువైనవిగా భావించుతున్నాం. రష్యా వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యా అత్యంత బలోపేతమైన ఈ యూరపియన్ రాజ్యంతో మరింత దగ్గర సంబంధాలు అత్యంతావశ్యకమవడం కారణంగా, ఫ్రాన్సుతో ఎట్టి సాన్నిహిత్యమైనా సరే మాకు మిక్కిలి అభిలషణీయం. కాని ఈ సాన్నిహిత్యంలో బ్రిటన్ పట్ల మా విధానం తప్పనిసరిగా మరాలనే సూచన ఎంతమాత్రమూ లేదనే మేము నమ్ముతున్నాం. రెండు రాజ్యాలతోనూ కూడా మైత్రీసంబంధాలు తప్పకుండా సాధ్యమనే మేము భావిస్తున్నాం, మా లక్ష్యం కూడా అదే. వాణిజ్య సంబంధాల అభివృద్ధి ఈ లక్ష్యసాధన దిశగానే అనివార్యంగానూ అసాధారణ బలంతోనూ పనిచేసి తీరుతుందనే మేము భావిస్తున్నాం. బ్రిటన్, ఫ్రాన్సుల ప్రయోజనాలను సరిగా అర్థంచేసుకున్నట్టయితే, అవి ఈ దిశగానే పనిచేస్తాయని కూడా మేము భావి

స్తున్నాం. బ్రిటన్, ఫ్రాన్సుల పరస్పర ప్రయోజనాలలో, వాటితో రష్యాకి సంబంధం వున్నంత మేరకు, ఎట్టి సందర్భాల్లో సహితమూ బ్రిటన్, ఫ్రాన్సుల మధ్య అనివార్యమైన శత్రుత్వపు అంశాలు వుండవనే మేము భావిస్తున్నాం. తత్‌వ్యతిరేకంగా బ్రిటన్, ఫ్రాన్సులతో రష్యాకు శాంతి, స్నేహాలు చిరకాలం వర్ధిల్లగల్గేందుకూ, ఫ్రాన్సు బ్రిటన్‌ల మధ్య వుండేందుకు సాధ్య మయేటట్టే, నేటి సందర్భాల్లో సంభవమైనట్టి విభేదాలు శీఘ్రంగానూ, యథార్థంగానూ పరిష్కారం కాగల్గేందుకూ ఈ రెండు రాజ్యాల శాంతియుత స్నేహపూర్వక సంబంధాలలో ఒక హామీ వుంటుందనీ (అత్యంత దృఢమైన హామీ అనే నేను ఇంచుమించుగా చెప్పగల్గు తాను) సహితమూ మేము అభిప్రాయపడుతున్నాం.

2. <u>ప్రశ్న.</u> బ్రిటన్ మద్దతుతో సాగిన గ్రీస్-టర్కీ యుద్ధం వాస్తవసమాప్తి ఆంగ్లో-రష్యన్ ఒప్పందం ఒకటి కుదిరేందుకు సదవకాశం కాదా?

<u>సమాధానం.</u> ఆంగ్లో-రష్యన్ ఒప్పందం ఒకటి కుదిరే అవకాశాలను కొంతవరకూ మెరుగుపరచేందుకు బ్రిటన్ మద్దతుతో సాగిన గ్రీస్-టర్కీ యుద్ధం సమాప్తి ఒక అంశమే, అందుకు సందేహంలేదు. ఆ యుద్ధసమాప్తికి పూర్వమే ఇటువంటి ఒప్పందం కోసమని మేము ప్రయత్నించాం, ఇప్పుడు కూడా మా శక్తివంచనలేకుండా మా ప్రయత్నాన్ని కొన సాగించుతాం. బ్రిటన్‌తో మాకున్న విభేదాలకు ఆ యుద్ధసమాప్తికి సంబంధించిన కొన్ని సమస్యలు కారణమన్నది నిజమే. కాని మొట్టమొదటి విషయం, మా అభిప్రాయంలో, గ్రీస్-టర్కీ యుద్ధం వెనువెంట వచ్చిన శాంతి, అంతర్జాతీయ రాజకీయాలకు సాధారణంగా ఎంత లాభ కారి అంటే, ఈ గ్రీస్-టర్కీ శాంతి పుణ్యమా అంటూ ఈ రాజకీయాల సాధారణ పరిస్థితులు తప్పకుండా మెరుగవుతాయనే మాకు ఆశకల్గుతూంది. రెండవది, బ్రిటన్‌కూ మాకూ వున్న విభేదాలను అధిగమించేందుకు ఏ మాత్రమూ వీలుపడదని మేము భావించడంలేదు. తత్‌వ్యతి రేకంగా సమీప ప్రాచ్య సమస్య వివిధ దశలు చెందుతూన్న పరిస్థితులలో గ్రీస్-టర్కీ యుద్ధం అంతమవడంతో ఆ యుద్ధాన్ని అంతర్జాతీయ రాజకీయరంగంపై ప్రధానస్థానంలో నిల బెట్టిన విరోధాలూ విభేదాలూ కూడా అంతమవుతాయని మేము ఆశించడంలో మా ఆశలు ఎంతవరకు సరైనవో ఆద్యతన భవిష్యత్తు నిరూపించుతుంది. ఆ యుద్ధం సమాప్తి చెందడంతో బ్రిటన్‌తో ఘర్షణ, విభేదమూ కూడా సంపూర్ణంగా సమాప్తి చెందేందుకు మా సర్వ శక్తులనూ మేము వినియోగించుతున్నాం, కాగా రష్యన్ వ్యతిరేక పత్రికలనుండి వినవస్తూన్న అన్ని గుసగుసలపైనా, చిత్తశుద్ధి తరుచుగా లోపించుతూన్న ఉపన్యాసాలపైనా ఈ సంద ర్భంలో సహితమూ బ్రిటిష్ ప్రభుత్వపు ప్రయోజనాలదే పైచేయి అవుతుందనే మేము ఆశిస్తున్నాం కూడా.

3. ప్రశ్న. ప్రాచ్యసమస్యల పరిష్కారంలో రష్యా పాల్గొనడం కేవలం ఒక ప్రతిష్ఠ విషయంగానే మీరు భావిస్తున్నారా, లేక ప్రత్యేకంగా రష్యాయొక్క యథార్థ ప్రయోజనాల దృక్పథంనుండే మీరు వాంఛిస్తున్నారా? జలసంధి సమస్యను నిర్ణయించే కాన్ఫరెన్స్ విభాగంలో మాత్రమే రష్యాను పాల్గొననివ్వాలని ఫ్రాన్సు చేసిన ప్రతిపాదనను రష్యన్ ప్రభుత్వం అంగీకరించుతుందా?

సమాధానం. సమీపప్రాచ్య సమస్య పరిష్కారంలో రష్యా పాల్గొనడమనే విషయానికీ ప్రతిష్ఠకీ ఎట్టి సంబంధమూ లేదనే నా అభిప్రాయం. ప్రతిష్ఠ సమస్యలపట్ల మేము పూర్తిగా ఉదాసీనతే వహిస్తామనీ, కేవలమూ ప్రతిష్ఠ నిలుపుకొందుకే మేము ఏ కోర్కెనైనా ముందుకు తీసుకురావడం గానీ, రాజ్యాల మధ్య యథార్థమైన శాంతి స్థాపన అవకాశాలను పాడుచేయడం గానీ ఏనాడూ ఎట్టి సమయంలోనూ మాకు చేతకాదనీ మొత్తం ఈ ఐదేళ్ల కాలమూ మేము అనుసరించుతూన్న అంతర్జాతీయ విధానం సంపూర్ణంగా రుజావుచేస్తూందనే నేను ఆశిస్తున్నాను. ప్రతిష్ఠ పట్ల ఇంతగా ఉదాసీనత ప్రదర్శించేటట్టీ, కేవలం ప్రతిష్ఠగానే ప్రతిష్ఠగురించిన ప్రశ్నను సరదాగా వేళాకోళం చేయాల్సిన విషయంగా సహితమూ పరిగణించేటట్టీ ప్రజారాసులు మరే ఇతర దేశంలోనూ వుండరనే నా నమ్మిక. ఆధునిక శకపు దౌత్యతంత్రం ప్రతిష్ఠ సమస్యలపట్ల సరిగా ఈ వైఖరిని అవలంబించుతుందనే మేము అనుకుంటున్నాము.

మా సమీపప్రాచ్య విధానం రష్యాయొక్క, రష్యాతో సమాఖ్యగా ఏర్పడిన అనేక రాజ్యాల యొక్క ప్రయోజనాలలో అత్యంత యథార్థమూ, తక్షణమూ, ప్రాణతుల్యమూ అయిన ప్రయోజనంతో సంబంధించిన విషయం; ఈ రాజ్యాలనీ సమీపప్రాచ్య కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొనాలని చేస్తూన్న డిమాండును గనుక నెరవేర్చుకోలేకపోయిన పక్షమందు, శత్రుత్వమూ, విరోధమూ,. అసంతృప్తీ ఒక బ్రహ్మాండరాశిగా పెరిగి, ఎంతటి ప్రాముఖ్యతను వహించుతుందంటే, అది ఇటు ప్రాచ్య యూరప్‌కీ, అటు కడమ రాజ్యాలన్నిటికీ మధ్య వ్యాపృమైన వాణిజ్య సమస్యలలోనే ఎన్నో చిక్కులు తీసుకొచ్చి, శాంతియుత సహనివాసానికి అసలు తావే లేకుండా పోతుంది, లేదా దానికి అసాధారణమైన కష్టాలనే తెచ్చిపెడుతుంది.

ఇందుచేత జలసంధి సమస్యను నిర్ణయించే కాన్ఫరెన్స్ విభాగంలో మాత్రమే రష్యాను పాల్గొననివ్వాలనే పారిస్ ప్రతిపాదన రష్యన్ ప్రభుత్వానికి తృప్తికరంగా లేదు. ఈ విధంగా ఒక పరిమితిని పెట్టడం కారణంగా ఆచరణలో తక్షణమే అనేక ఇబ్బందులకు దారితీయడమే అవుతుంది, ప్రత్యేకంగా ఆర్థిక ఇబ్బందులు కల్గుతాయి, వీటివల్ల ఫ్రాన్సు, బ్రిటన్‌లే బహుశా అదృశ్యమైన భవిష్యత్తులో బాధపడాల్సి వుంటుంది.

4. ప్రశ్న- జలసంధి సమస్య పరిష్కారానికి రష్యా కార్యక్రమం ఏమిటి?

సమాధానం. మా జలసంధి కార్యక్రమంలో (ప్రస్తుతానికిది అసంపూర్ణమే, అది సహజమే మరి) ఇతర విషయాలతో సహా ఈ కింది విషయాలు కూడా వుంటాయి:

మొదటిది, టర్కీయొక్క జాతీయ ఆశయాలను తృప్తిపరచడం. జాతీయ స్వాతంత్ర్య ప్రయోజనాలు దీనిని డిమాండు చేస్తున్నాయనే కాకుండా, ఇతర కారణాలవల్ల కూడా ఇది అత్యంతావశ్యకమనే మా అభిప్రాయం, అన్ని ఇతర దేశాలలో కంటెనూ జాతుల సంఖ్య ఇంత బ్రహ్మాండంగా వున్న మా దేశంలో జాతీయ సమస్యను పరిష్కరించడంలో మేము గడించుకున్న ఐదేళ్ల అనుభవంవల్ల, ఇటువంటి సందర్భాలలో జాతీయ ప్రయోజనాలపట్ల అనుసరించాల్సిన సరైన వైఖరి, ఈ ప్రయోజనాలను గరిష్ఠపరిమితిలో తృప్తిపరచడమే, ఈ విషయమై ఎట్టి విరోధాలకు సహితమూ తావీయని పరిస్థితులను స్థాపించడమే అని మాకు నమ్మకం కలిగింది. వివిధ జాతుల ప్రయోజనాలపట్ల అత్యధికమైన శ్రద్ధ వహించడంవల్ల మాత్రమే విరోధాలకుండే కారణాలను తొలగించేందుకు వీలవుతుందనీ, పరస్పరమూ వున్న అపనమ్మకాలను తొలగించేందుకు వీలవుతుందనీ, ఎట్టి దుస్తంత్రాలకూ తావులేకుండా చేస్తుందనీ, ఏది లోపించినట్టయితే ప్రజలమధ్య శాంతియుత సంబంధాలకు, లేదా ఆధునిక నాగరికతలో విలువకల్గినది సర్వమూ ఏ మాత్రం జయప్రదంగానైనా అభివృద్ధి పొందేందుకు అసలే అవకాశం వుండదో అట్టి విశ్వాసాన్ని, అందులోనూ ముఖ్యంగా వివిధ భాషలను మాతృభాషలనుగా గల్గిన కార్మికులలోనూ రైతులలోనూ అట్టి విశ్వాసాన్ని సృజించేందుకు వీలవుతుందనీ మా అనుభవంవల్ల మాకు దృఢనమ్మకం కల్గింది.

రెండవది, యుద్ధ నౌకల ప్రవేశానికి శాంతికాలంలోనూ యుద్ధకాలంలోనూ కూడా జలసంధి మూసివేయబడాలనేది మా కార్యక్రమంలో ఒక విషయం. అన్ని రాజ్యాల వాణిజ్య ప్రయోజనాలకూ, జలసంధికి తక్షణ సామీప్యంలో వున్న ప్రదేశాలనుగల రాజ్యాల వాణిజ్య ప్రయోజనాలకేకాకుండా ఇతర దేశాలన్నిటి వాణిజ్య ప్రయోజనాలకూ కూడా ఇది సూటిగా అనుగుణ్యంగా వుంటుంది. శాంతిని సుస్థిరపరచేందుకై వాస్తవచర్యలు, అవి ఎంత సరళములైనా సరే, తీసుకుందుకు స్వల్పాతిస్వల్ప సంసిద్ధత సహితమూ అధికసంఖ్యాకవర్గపు రాజ్యాలలో, అందులోనూ ప్రత్యేకంగా ఆధునిక నాగరిక రాజ్యాలలో మనకు తారసిల్లనప్పటికీ, పాసిఫిస్టు పదజాలమూ కబుర్లూ దీక్షావాక్యాలు యుద్ధానికి వ్యతిరేకంగానూ శాంతికి* వ్యతిరేకంగానూ ప్రతిజ్ఞలు సహితమూ యావత్తు ప్రపంచంలో సర్వేసర్వత్రా వినవస్తున్నా

* "శాంతికి" అనే పదానికి ముందుండాల్సిన "సామ్రాజ్యవాద" అనే పదం పత్రికా నివేదికలో పడలేదన్న విషయం స్పష్టంగా కనబడుతూనే వుంది. — సం.

యన్న విషయాన్ని జ్ఞప్తి ఉంచుకోవడం అవసరం. ఈ సమస్యపైనా, ఇలాంటివే ఇతర సమస్యల పైనా సాధారణ ప్రకటనలూ, పవిత్ర వాగ్దానాలూ, వన్నెలు చిన్నెలు తీర్చిన వాక్యాలూ సాధ్యమైనంత తక్కువగానూ, యుద్ధ ప్రమాదాన్ని పూర్తిగా నివారించడమనే మాట అటుండగా, శాంతికి వాస్తవంగా దారితీసేటట్టి అత్యంత సరళమూ, అత్యంత స్పష్టమూ అయిన తీర్మానాలూ చర్చలూ సాధ్యమైనంత హెచ్చుగానూ వినవస్తేనే బాగుంటుందనీ మా కోర్కె.

మూడవది, సముద్రాంతర వాణిజ్యానికి సంపూర్ణ స్వేచ్ఛ వుండాలనేది కూడా మా జలసంధి కార్యక్రమంలో ఒక విషయం. నేను పైన చెప్పినదాని తరువాత ఈ విషయమై ఇంకా వివరంగా ప్రస్తావించడమూ, నిర్దిష్టపరచడమూ కేవలమూ అనవసరమనే నా అభిప్రాయం.

5. ప్రశ్న. రష్యా, టర్కీ, జర్మనీ, సంయుక్త రాష్ట్రాలతో కూడా కలిసి ఏర్పడినట్టి నానా జాతి సమితి జలసంధిని కంట్రోలు చేయడానికి రష్యన్ ప్రభుత్వం అంగీకరించుతుందా?

లేక, జలసంధిని కంట్రోలు చేసేందుకు ప్రత్యేక కమిషను ఒకటి ఏర్పడాలని రష్యా డిమాండు చేస్తుందా?

సమాధానం. మేము సహజంగానే నానా జాతి సమితికి వ్యతిరేకులం, కాగా దానికున్న ప్రత్యేకతలతో సహా మా ఆర్థిక, రాజకీయ వ్యవస్థే సమితి పట్ల మా వ్యతిరేకతకు కారణం కాదు; మొత్తంగా నేడున్న అంతర్జాతీయ రాజకీయాల నిర్దిష్ట పరిస్థితుల దృక్పథంనుండి పరిశీలించినట్టయితే, శాంతి ప్రయోజనాలే మా వ్యతిరేకతను సంపూర్ణంగా సమర్థించుతున్నాయి. నానా జాతి సమితిలో, దాని జన్మకు కారణమైన యుద్ధంయొక్క స్వభావాలన్నీ ఎంత ప్రస్ఫుటంగా కనబడుతున్నాయంటే, వెర్సెయిల్స్ సంధితో అది ఎంతగా ముడిపడిపోయిందంటే, జాతులమధ్య నిజమైన సరిసమానతను స్థాపించే వాటినీ, వాటి మధ్య నిజమైన శాంతియుత సహనివాసానికి అవకాశాలను కల్గించేవాటినీ పోలినట్టి స్వభావాలు దానిలో ఎంతగా మృగ్యమయాయంటే, సమితిపట్ల మా వ్యతిరేకత సులభంగా అర్థమవుతుందనీ, ఇక ఇంతకంటె ఎక్కువ వ్యాఖ్యానం అవసరంలేదనీ నేను భావిస్తున్నాను.

6. ప్రశ్న. ఉర్కార్ట్[39] తో ఒప్పందాన్ని స్థిరీకరించేందుకు నిరాకరించడమంటే దాని అర్థం "వామపక్షపు కమ్యూనిస్టుల" విజయమనేనా? సంప్రతింపుల పునరారంభానికీ, ఉర్కార్ట్‌తో ఒప్పందాన్ని స్థిరీకరించేందుకూ అవకాశమిచ్చే వస్తుగతాత్మక పరిస్థితులు ఏమిటి?

సమాధానం. నేను జబ్బుపడి, ప్రభుత్వ కార్యాల్లో పాల్గొనేందుకు నన్ను పిలువబడని రోజుల్లో ఉర్కార్ట్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రశ్న మా ప్రభుత్వం ఎదటికొచ్చింది. అందు చేత ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలన్నీ నాకింకా తెలియజేయబడలేదు. అయినప్పటికీ వామపక్షపు కమ్యూనిస్టులకు విజయమనే మాటే ప్రస్తుతం లేదనీ, వుండబోదనీ నేను నిష్కర్షగా చెప్పగలను. ప్రభుత్వ వ్యవహారాలు ఎలా సాగుతూన్నదీ ప్రత్యక్షంగా చూస్తూండడం వల్ల నాకీ సంగతి బాగా తెలుసు.

అసలు దీనిలో వున్న వాస్తవవిషయం ఏమిటంటే, మమ్మల్ని కాన్ఫరెన్స్‌కి రానిచ్చేందుకు అనిష్టతను వ్యక్తంచేస్తూ బ్రిటన్ తీసుకున్న అన్యాయపు చర్య ఎంతగా అనిరీక్షితమైనదీ, రష్యాలో ఎంతటి ఆగ్రహాన్ని రెచ్చగొట్టినదీ, దక్షిణ పక్షపు కమ్యూనిస్టులను వామ పక్షపు కమ్యూనిస్టులతో దృఢంగా ఐక్యపరచడమేకాకుండా, రష్యాలోని బ్రహ్మాండమైన పార్టీయేతర ప్రజారాసినీ, కార్మికులనూ రైతులనూ ఎంతగా ఐక్యపరచిందంటే దక్షిణ పక్షపు, వామపక్షపు కమ్యూనిస్టుల మధ్య అభిప్రాయభేదం ఏర్పడేంతవరకూ రానేలేదు, అసలు వచ్చేందుకు వీలే లేకపోయింది కూడా.

ఉర్కార్ట్‌తో చేసుకున్న ఒప్పందాన్ని తోసివేయడానికి హేతువు, ఒక విధంగా చెప్పాలంటే యావత్తు పార్టీలోనే కాకుండా, యావత్తు ప్రజారాసులలోనూ రేగిన మనస్థితినీ అనగా కార్మికరాసులలోనూ, రైతులరాసులలోనూ మనస్థితినీ స్పష్టంగా వ్యక్తపరచింది.

సమీపప్రాచ్య కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు రష్యాకున్న హక్కులను కుంచించివేయడంలో రష్యాకు వ్యతిరేకంగా తాను ఒడిగట్టిన ఘోరాన్యాయాలను బ్రిటన్ తొలగించివేయడంపైనే ఉర్కార్ట్‌తో సంప్రతింపుల పునరారంభమూ, భవిష్యత్తులో ఒప్పందాన్ని స్థిరీకరించడమూ ప్రధానంగా ఆధారపడి వుంటాయి. మాతో ఉర్కార్ట్ ప్రతిపాదించిన నిర్దిష్ట షరతులకు సంబంధించినంతవరకు, ఈ విషయాన్ని సవివరంగా పరిశీలించేందుకు తగినంత సమయం నాకింకా చిక్కలేదు, కాగా సాధ్యమైనంతగా వస్తుగతాత్మకమైనట్టీ అత్యంత సహేతుకమైనట్టీ చర్చనుండి "అనుకూల", "ప్రతికూల" అంశాలను త్రికరణశుద్ధిగా పరిశీలించేందుకున్నూ, రష్యా ప్రయోజనాలకు ఇతోధికంగా దోహదం చేసేందుకు అనుగుణమైన భావంతో ఈ సమస్యను పరిష్కరించేందుకున్నూ, ఈ ఒప్పందాన్ని బలపరచేవారూ వ్యతిరేకించేవారూ తమతమ అభిప్రాయాలను పత్రికలలో ప్రకటించేందుకు సాధ్యమైనంత త్వరలో అవకాశం కల్పించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని మాత్రం నేను చెప్పగలను.

7. ప్రశ్న. మాస్కోలో ఇటీవల జరిగిన పారిశ్రామికవేత్తల అరెస్టులు నూతన ఆర్థిక విధాన సమాప్తినీ, జాతీయకరణ, జప్తు విధానానికే తిరిగి మళ్లడమునూ సూచి

స్తూన్నాయని బ్రిటన్‌లో రష్యన్ వ్యతిరేక పత్రికలు మోపుతూన్న నిందలు ఎంతవరకు సమర్థనీయములు?

సమాధానం. "మాస్కో పారిశ్రామికవేత్తలను" అరెస్టు చేస్తూన్నారని బ్రిటన్‌లోని రష్యన్ వ్యతిరేక పత్రికలు మాపై మోపుతూన్న నిందలను గురించి మీరడిగిన ప్రశ్న సందర్భంలో, ఈ రోజు మా పత్రిక ("ఇజ్వేస్తియ")లో "బ్లాక్‌మార్కెట్టు చట్టావ్యాపారుల అరెస్టులు" అనే శీర్షికతో వున్న వ్యాఖ్యను నేనిప్పుడే చదివానని చెప్పాల్సి వుంది. పారిశ్రామికవేత్తలను అరెస్టుచేయడమనే ప్రశ్నే లేదనీ, "ఈ అరెస్టులు స్వేచ్ఛా వ్యాపారాన్ని ఉల్లంఘించుతున్నాయని సోవియట్ రాజ్యశక్తి శత్రువులు ఆర్.ఎస్.ఎఫ్.ఎస్.ఆర్.లోనూ, విదేశాల్లోనూ ప్రచారం చేస్తూన్నట్టి వదంతులు వాస్తవంగా కేవలమూ అసందర్భపు అభూతకల్పనలేతప్ప మరేమీ కావనీ, పాశ్చాత్య యూరప్‌తో స్థాపించబడుతూన్నట్టి ఆర్థిక సంబంధాలను విచ్ఛిన్నం కావించేందుకు నిష్కర్షయైన విప్లవప్రతీఘాత దురుద్దేశమే వీటిలోని విషయమనీ" వున్న ఈ వ్యాఖ్యను జారీచేసినది మరెవ్వరూ కాదు, స్టేట్ పొలిటికల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు చెందిన ఆర్థికశాఖ ప్రధానోద్యోగి కామ్రేడ్ జడ్. బి. కట్స్‌నెల్‌సోనే.

నిజానికి, అరెస్టు చేయబడినవారు బ్లాక్‌మార్కెట్టు అని చెప్పబడుతూన్న మార్కెట్టులో జూదమాడుతూన్న చట్టావ్యాపారస్థులే తప్ప మరెవ్వరూ కాదు, కాగా విదేశీ మారకమూ కరెన్సీ చట్టావ్యాపారస్థులకీ మాస్కోలో వున్న కొన్ని విదేశ దౌత్యవర్గాల ఉద్యోగులకూ సంబంధాలు వున్నాయన్న విషయాన్ని స్థిరపరచుతూన్నట్టి సాక్ష్యం మా అధికార్ల చేతిలో వుంది. కేవలం ఒక్క ప్లాటినం, బంగారపు కడ్డీల అమ్మకమే కాకుండా, ఈ అమూల్యమైన వస్తువులను చట్టాన్ని ఉల్లంఘించుతూ దొంగచాటుగా విదేశాలకు చేరవేసేందుకు అర్గనైజేషను కూడా పనిచేస్తూన్నట్టు ఈ సాక్ష్యం రుజావు చేస్తూంది.

"నూతన ఆర్థిక విధానానికి" మేము స్వస్తిచెబుతున్నామనే వదంతులు ఎంత నిరాధారములైనవో, మా విధానాన్ని ఇంతవరకెన్నడూ కనివినియెరుగనంతగా వక్రీకరించి ఇంత బూటకంగా చిత్రించ ప్రయత్నించుతూ బ్రిటన్‌లోని రష్యన్‌వ్యతిరేక పత్రికలు మోపుతూన్న నిందలు ఎంత అసత్యమైనవో దీనినిబట్టే మీకుతెలుస్తుంది. వాస్తవానికి, "నూతన ఆర్థిక విధానానికి" స్వస్తిచెప్పబడుతూందనీ, పాత విధానానికే తిరిగి మళ్ళుతూన్నట్టూ ప్రభుత్వ వర్గాలలో ఏ విధంగానూ పేర్కొనబడలేదు. నూతన ఆర్థిక విధానం అని పిలువబడుతూన్న విధానం ఎట్టి పెడదారులు పట్టే ఎట్టి అవకాశాన్ని సహితమూ నివారించే ఉద్దేశ్యంతో, ఈ నూతన ఆర్థిక విధానాన్ని శాసననిర్మాణరీత్యా అత్యధిక స్థాయిలో సుపటిష్ఠితం చేసేందుకే ఇప్పుడు

జరుగుతూన్న అఖిల రష్యా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశ సమయంలో ప్రభుత్వం తన యావత్తు కార్యకలాపాన్నీ అంకితం చేస్తోందని సందర్భవశాత్తూ చెప్పవచ్చు.

27. X. 1922

"ప్రావ్ద",
నెం. 254,
నవంబరు 10,1922

వి.ఐ. లెనిన్, "రచనలు,"
4 వ రష్యన్ కూర్పు,
33 వ సంపుటి,
పుటలు346 – 352

"స్వల్పమైనా ఉత్తమమే, కాని ఉత్తమంగా ఉండాలి" అనే వ్యాసంనుండి

...ఈనాడు మన జీవితానికున్న సాధారణ స్వభావం ఇలా వుంది: పెట్టుబడిదారీ విధాన పరిశ్రమను మనం ధ్వంసం చేశాం, మధ్యయుగాలనాటి సంస్థలనూ, బడాభూమందుల భూస్వామ్యపు విధానాన్నీ రూపురేఖలు లేకుండా ధ్వంసంచేసేందుకు చేయాల్సినదంతా చేసి, ఈ విధంగా తన విప్లవకార్య ఫలితాలలో తనకు విశ్వాసం వుండడం కారణంగా శ్రామికవర్గాన్ని అనుసరించుతూ, చిన్న కమతాలు చేసుకుంటూన్నట్టి రైతులతోనూ చిన్నచిన్న మడిచెక్కలను చేసుకుంటూన్నట్టి రైతులతోనూ కలిసి యేర్పడిన రైతాంగాన్ని సృజించాం. అయినప్పటికీ పురోగామి దేశాలలో సోషలిస్టు విప్లవం విజయవంతం అయేంతవరకూ కేవలమూ ఈ విశ్వాసంపైనే ఆధారపడి మనం గడుపుకుంటూ రావడం ఏమంత సులభమైన విషయంకాదు, ఎందుచేతంటే చిన్న కమతాలు చేసుకుంటూన్నట్టీ, చిన్నచిన్న మడిచెక్కలను చేసుకుంటూన్నట్టీ రైతాంగంయొక్క శ్రామిక ఉత్పాదకశీలతను ఆర్థికావసరం, మరీ ప్రత్యేకంగా నూతన ఆర్థిక విధాన పరిస్థితులలో, అట్టడుగు స్థాయిలోనే వుంచేస్తుంది. ఇంతేకాకుండా, అంతర్జాతీయ పరిస్థితికూడా రష్యాని ఇప్పుడు వెనక్కి నెట్టివేయడానికే, మొత్తంగా ప్రజల శ్రామిక ఉత్పాదకశీలతను యుద్ధాత్పూర్వముండిన స్థాయికంటెనూ మన దేశంలో ఇప్పుడు బాగా తక్కువ స్థాయికి దిగజార్చేయడానికే పనిచేసింది. పాశ్చాత్య యూరపియన్ రాజ్యాలు కూడా, కొంతవరకు ప్రయత్నపూర్వకంగానూ కొంతవరకు అయత్నకృతంగానూ, మనని వెనక్కి తోసివేసేందుకూ, రష్యాలో అంతర్యుద్ధ మూలధాతువులను ఉపయోగించుకుని దేశాన్ని ఎంతవరకూ నాశనం చేసేందుకు వీలుంటుందో అంతవరకూ నాశనం చేసేందుకూ తాము చేయగల్గినదంతా చేశాయి. సామ్రాజ్యవాద యుద్ధంలోనుండి సరిగా ఈ విధంగా బయటపడితేనే తమకు ఇతోధికమైన లాభాలు కల్గేటట్టు వాటికి అవుపడింది. "రష్యాలో వున్న విప్లవాత్మక వ్యవస్థను మనం కూలదోయలేక పోయినప్పటికీ కూడా, ఏది ఏమైనా సరే సోషలిజం దిశగా దాని అభివృద్ధిని మనం కుంటువరచగల్గుతాం" — ఇంచుమించు ఇలాగు ఈ రాజ్యాలు తర్కవితర్కాలు పడ్డాయి, కాగా వాటి

దృక్పథంతో అది మరొక విధంగా తర్కించుకుందుకు వీల్లేదు కూడాను. చివరకు వాటి కర్తవ్యాలను అవి సగమే నెరవేర్చుకున్నాయి. విప్లవం సృజించిన నూతన వ్యవస్థను అవి కూలదోయలేదు, కాని సోషలిస్టులు చెప్పిన జోస్యాలు సత్యములని సమర్థించేందుకూ, ఉత్పాదక శక్తులను శరవేగ వాయువేగాలతో అభివృద్ధి పరచేందుకై అన్ని అవకాశాలను వారికి కలుగజేసేందుకూ, ఏ అవకాశాలు కలిసి సోషలిజంగా రూపొంది వుండేవో అట్టి అవకాశాలన్నిటినీ అభివృద్ధిపరచి వుండేందుకూ, సోషలిజంలో బృహత్తర శక్తులు అంతర్గర్భితమై వున్నాయనీ, మహోజ్వల భవిష్యత్తును ఆవిష్కరించేటట్టి నూతన అభివృద్ధి దశలో మానవాళి ప్రవేశించిందని మానవులలో ప్రతి ఒక్కరికీ సర్వప్రపంచానికీ విస్పష్టంగానూ కళ్లకు కట్టినట్టుగానూ ఈ విధంగా నిరూపించగల్గేందుకూ అవసరమైన ముందంజ తక్షణమే వేసే అవకాశం దానికి లేకుండా మాత్రం చేశాయి.

అంతర్జాతీయ సంబంధాల వ్యవస్థ ఇప్పుడు రూపొందిందంటే యూరప్‌లో ఒక రాజ్యాన్ని, జర్మనీ, విజేతరాజ్యాలు బానిసగా చేసివేశాయి. అంతేకాకుండా తమ జయం ఫలితంగా, ఇప్పుడు చాలా రాజ్యాలు, ముఖ్యంగా పశ్చిమ రాజ్యాలన్నిటిలోనూ అగ్రగణ్య రాజ్యాలు తమచే పీడితులైన వర్గాలకు కొన్ని స్వల్పాతిస్వల్పములైనట్టి — స్వల్పాతిస్వల్పములే అయినప్పటికిన్నీ ఆ దేశాలలోని విప్లవోద్యమాన్ని ఆలస్యంచేసి, "సామాజిక శాంతి"ని పోలినట్టి ఏదో ఒకదానిని సృష్టించేటట్టి — సదుపాయాలను ఇవ్వగల్గే స్థితిలో వున్నాయి.

అదేసమయంలో అచ్చంగా గత సామ్రాజ్యవాద యుద్ధం ఫలితంగానే చాలా దేశాలు — ప్రాచ్యము, ఇండియా, చైనా, వగైరాలు — వాటి పాత గాడిలోనుండి పూర్తిగా బయట పడ్డాయి. వీటి అభివృద్ధి మార్గం యూరపియన్ దేశాల సాధారణ పెట్టుబడిదారీ విధాన స్థాయి దిశనే సంపూర్ణంగా అనుసరించింది. యూరప్‌లో సాధారణంగా వున్న అల్లకల్లోలమే ఈ దేశాల్లోనూ ఆరంభమైంది. ఇక ఇవి ఎటువంటి అభివృద్ధిలో నిమగ్నమై వున్నాయంటే, యావత్ ప్రపంచ పెట్టుబడిదారీ విధాన సంక్షోభానికే అది తప్పనిసరిగా దారితీస్తుందన్న విషయం ఇప్పుడు సర్వప్రపంచానికీ స్పష్టంగా కనబడుతూనే వుంది.

ఈలాగున ఇప్పుడు మనకొక సమస్య ఎదురవుతూంది: సోషలిజం దిశగా తమ అభివృద్ధిని పాశ్చాత్య యూరపియన్ దేశాలు పూర్తిచేసేంత వరకూ, మన ఆర్థికవ్యవస్థ నాశనమై వున్న దృష్ట్యా, చిన్న కమతాల, చిన్నచిన్న మడిచెక్కల వ్యవసాయవిధానపు ఉత్పత్తినే పట్టుకుని మనం నిలబడగలమా? కాని ఈ అభివృద్ధిని మనం వెనుక అనుకున్నట్టుగా అవి పూర్తిచేయడంలేదు. తమ దేశాల్లో సోషలిజం క్రమక్రమంగా "పరిపక్వమవడం" ద్వారా కాకుండా, కొన్ని దేశాలు ఇతర దేశాలను దోపిడీచేయడం ద్వారానే, సామ్రాజ్యవాద యుద్ధ కాలంలో ఓటమి చెందిన రాజ్యాలలో మొదటి రాజ్యాన్ని దోపిడీచేయడంతో యావత్తు ప్రాచ్యాన్ని దోపిడీ

చేయడమును మిళితంచేయడం ద్వారానే ఈ అభివృద్ధిని అవి పూర్తిచేస్తున్నాయి. ఇక అటు ప్రాచ్యం, అచ్చంగా ఈ మొదటి యుద్ధం ఫలితంగానే విప్లవోద్యమంలోకి కట్టకడపటికి ఆకర్షించబడి, ప్రపంచ విప్లవోద్యమ సార్వత్రిక సుడిగుండంలోకి పూర్తిగా ఈడ్చుకొనిపోబడింది.

ఈ పరిస్థితి ఎటువంటి ఎత్తుగడను మన దేశానికి నిర్ణయించుతూంది? ప్రత్యక్షంగా ఈ ఎత్తుగడనే: మన కార్మికుల అధికారాన్ని భద్రపరచుకుందుకూ, దాని అధికారం కిందనూ దాని నాయకత్వం కిందనూ మన చిన్న కమతాలు, చిన్నచిన్న మడిచెక్కలు చేసుకుంటూన్న రైతాంగాన్ని నిలబెట్టుకుందుకూ అత్యధికస్థాయి జాగ్రతను ప్రదర్శించడమనే ఎత్తుగడనే. ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని ఉత్పన్నంచేసి తీరేటట్టి ఉద్యమంలోకే సర్వప్రపంచమూ ప్రవేశించుతూండడం మన పక్షానికి గొప్ప లాభం పద్దుకిందనే మనం జమకట్టుకోవచ్చు. కాని ప్రపంచాన్నంతనీ రెండు శిబిరాల కింద చీల్చివేయడానికి సామ్రాజ్యవాదులకు వీలైంది. దీనిని ఒక నష్టం పద్దుకింద మనం ఖర్చురాసుకోవాలి. కాగా యథార్థంగా పురోగామి అయినట్టి సంస్కృతీపరమైనట్టి పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధిని సాధించిన దేశం, జర్మనీ, ఇప్పుడు నేలకూలి లేచి నిలబడలేని స్థితిలో వుండడంవల్ల ఈ చీలిక మరింత సంక్లిష్టమైంది. పాశ్చాత్యానికి చెందినవని చెప్పబడుతూన్న పెట్టుబడిదారీ రాజ్యాలు దానిని పొడుచుకు తింటూ, దానిని లేవనీయకుండా చేస్తున్నాయి. ఇక అటు మానవులన్నవారు పడరాని పాట్లు పడుతూ, ఇక నేడో రేపో నడుము విరిగిపోతుందన్నంతగా దుర్భరమైన బాధలను అనుభవించుతూన్నట్టి కోటానుకోటి పీడిత కార్మికప్రజలున్న యావత్తు ప్రాచ్యమూ ఎంతటి అధోగతికి దిగజారిపోవాల్సి వచ్చిందంటే, దాని శారీరక భౌతిక శక్తులను పాశ్చాత్య యూరప్‌లోని మిక్కిలి చిన్న రాజ్యాలలో ఏ ఒక్కదాని శారీరక, భౌతిక, సైనిక శక్తులతోనైనా కూడా సరిపోల్చడానికే వీల్లేకుండా వుంది.

ఈ సామ్రాజ్యవాద రాజ్యాలతో భావిని సంభవించనున్న సంఘర్షణను మనం తప్పించుకోలేమా? పాశ్చాత్య ప్రాచ్య విప్లవప్రతిఘాతుల, ప్రాచ్య పాశ్చాత్య దోపిడీదార్ల, జపాన్ అమెరికాల శిబిరంలో వున్న వైషమ్యాల కారణంగా, రష్యన్ విప్లవప్రతిఘాతానికి ఊత ఇచ్చేందుకని పాశ్చాత్య యూరపియన్ విప్లవ ప్రతిఘాతాల యుద్ధ కార్యక్రమభగ్నం మనకు తొల్లిటి విళంబనమయాన్ని ఇచ్చినట్టుగా, ఐశ్వర్యవంతమవుతూన్న పాశ్చాత్య రాజ్యాలకూ ఐశ్వర్యవంతమవుతూన్న ప్రాచ్య రాజ్యాలకూ వున్న పరస్పర ఆంతరంగిక వైషమ్యాలూ విరోధాలూ మనకు రెండవసారి విళంబనమయాన్ని ఇస్తాయని మనమేమైన ఆశించవచ్చా?

ఈ ప్రశ్నకు, నా అభిప్రాయంలో, జబాబిలా వుండాలి: ఈ ప్రశ్న పరిష్కారం ఇక్కడ అనేక సందర్భాలపై ఆధారపడి వుంది, కాలం సాగుతూన్నకొద్దీ పెట్టుబడిదారీ విధానం తమకు తానుగానే భూప్రపంచంమీద వున్న జనసంఖ్యలో బ్రహ్మాండమైన అత్యధికసంఖ్యాకవర్గానికి

పోరాటానికే ప్రబోధమిచ్చి వృద్ధిలోకి తెస్తూందనే ప్రాతిపదికపైన మాత్రమే మొత్తం పోరాట ఫలితాన్ని ముందుగానే సూచించేందుకు వీలవుతుంది.

రష్యా, ఇండియా, చైనా,* వగైరాలే ప్రపంచ జనసంఖ్యలో బ్రహ్మాండమైన అత్యధిక భాగాన్ని కల్గివున్నాయన్న విషయంపైనే కట్టకడపటి విశ్లేషణలో, ఈ పోరాట పర్యవసానం ఆధారపడి వుంటుంది. ప్రపంచ జనసంఖ్యలో ఈ అధికసంఖ్యాకవర్గమే విముక్తి పోరాటంలోకి గత కొద్ది సంవత్సరాల పాటుగా ఎంతటి అసాధారణ వేగంతో ఈడ్చుకురాబడిందంటే, ఈ భావంతో ఆలోచించినప్పుడు, ప్రపంచ స్థాయి పోరాటపు అంతిమ పర్యవసానం గురించి ఈషణ్మాత్రపు సందేహమూ వుండనవసరంలేదు. ఈ భావంతో ఆలోచించినప్పుడు కూడా సోషలిజంయొక్క అంతిమ విజయం సంపూర్ణంగా వుంటుందనీ, నిర్నిబంధమనీ సుస్థిరమవుతుంది.

మనకు ఆసక్తిని కల్గించేది సోషలిజం సంపూర్ణ విజయం అనివార్యమన్న విషయం కాదు. మనకు ఆసక్తిని కల్గించేది, మనం, రష్యన్ కమ్యూనిస్టు పార్టీ, రష్యన్ సోవియట్ రాజ్యశక్తి అయిన మనం, పశ్చిమ యూరపియన్ విప్లవప్రతీఘాత రాజ్యాలు మనను అణచి పారేయకుండా వాటిని నివారించేందుకు ఎట్టి ఎత్తుగడను అనుసరించి తీరాలి అనే విషయం. విప్లవప్రతీఘాత పాశ్చాత్యానికీ, విప్లవాత్మకమూ జాతీయ భావపూరితమూ అయిన ప్రాచ్యానికీ; ప్రపంచంలో అత్యంత నాగరికములైన రాజ్యాలకీ, రాజ్యాల సంఖ్యలో అధికసంఖ్యగానే ఏర్పడుతూన్నప్పటికి సహితమూ ప్రాచ్యమార్గాన్ని అనుసరించి వెనుకబడి పోయినట్టి రాజ్యాలకీ నడుమ ఇక ముందురానున్న యుద్ధ సంఘర్షణ సంభవించే పర్యంతమూ మన అస్తిత్వాన్ని సుస్థిరం చేసుకోగల్గేందుకు, ఈ అధికసంఖ్యాకవర్గం విజయవంతంగా నాగరికత చెందడం అవసరం. సోషలిజంలోకి సూటిగా దాటువేసేందుకు, అందుకు అవసరమైన రాజకీయ పూర్వకాంక్షితాలు మనకు ఉన్నప్పటికీ కూడా, మనకు సహితమూ నాగరికత లోపించే వుంది. ఈ కింద వివరించనున్న ఎత్తుగడను మనం అనుసరించాలి, లేదా మన రక్షణకోసం ఈ విధానాన్ని మనం పాటించాలి:

ఎట్టి రాజ్యాంగయంత్రంలోనైతే రైతులపై కార్మికులు తమ నాయకత్వాన్ని నిలబెట్టుకుంటారో, తమపట్ల రైతులలో విశ్వాసాన్ని నిలబెట్టుకుంటారో, అత్యంత జాగరూకతతో మితవ్యయం పాటించడం ద్వారా మన సామాజిక సంబంధాలలో ఎట్టి దుబారా సహితమూ ఒక్క జాడైనా మిగలకుండా తుడిచివేయబడుతుందో అట్టి రాజ్యాంగయంత్రాన్ని నిర్మించేందుకు మనం పాటుపడాలి.

మన రాజ్యాంగయంత్రాంగాన్ని మితవ్యయం దృష్ట్యా వీలైనంత కనిష్ఠ పరిమాణానికి కుంచించివేయాలి. జారిస్టు రష్యానుండి, దాని ఉద్యోగివర్గ-పెట్టుబడిదారీ విధాన రాజ్యాంగ

యంత్రాంగంనుండి కొల్లలుగా మిగిలిపోయినట్టి దుబారాను ఎట్టి జాడైనా లేకుండా దీని నుండి తొలగించివేయాలి.

ఇది రైతాంగ స్వాభావికమైన అల్పబుద్ధి రాజ్యమైపోదా?

ఎన్నటికీ అయిపోదు, రైతాంగంపై కార్మికవర్గం తన నాయకత్వాన్ని నిలుపుకున్నట్లయితే, మన రాజ్యాంగయంత్రపు ఆర్థిక జీవితంలో అత్యధికస్థాయిలో మితవ్యయం పాటించడం ద్వారా మనం మిగల్చగల్గే ప్రతిదానినీ మన అధికస్థాయి యంత్రనిర్మాణ పరిశ్రమను అభివృద్ధి చేసుకుందుకూ, విద్యుదీకరణాన్నీ ద్రవబలప్రయోగంవల్ల పీటును తవ్వితీయడమునూ అభివృద్ధి చేసేందుకూ, వోల్ఖోవ్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు[40] పూర్తి వగైరాలకూ వినియోగించే అవకాశం మనకు లభించుతుంది.

దీనిమీదే, కేవలమూ ఈ ఒక్కదానిమీదనే వుండాలి మన ఆశలన్నీ. దీనిని మనం ఎప్పుడైతే నెరవేర్చుతామో అప్పుడు మాత్రమే, ఉపమానం ప్రయోగించి చెప్పాలంటే, పేదరికమనే ముజీక్* దుక్కిటి గుర్రాన్ని, ధ్వంసమైపోయిన రైతాంగపు మితవ్యవస్థకోసం ఉద్దేశించబడిన గుర్రాన్ని వదిలిపెట్టేసి, శ్రామికవర్గం అన్వేషించుతూన్నట్టి, అన్వేషించక తప్పనట్టి అధికస్థాయి యంత్రనిర్మాణ పరిశ్రమ, విద్యుదీకరణ, వోల్ఖోవ్ విద్యుత్కేంద్రం ఎగైరా, గుర్రాన్ని మనం ఉపయోగించుకో గల్గుతాం.

"ప్రావ్ద",	వి.ఐ. లెనిన్, "రచనలు",
నెం. 49,	4 వ రష్యన్ కూర్పు,
మార్చి 4, 1923.	33 వ సంపుటి,
సంతకం: ఎన్. లెనిన్.	పుటలు 455–459

* "రైతు" పదానికి పూర్వకాలపు ప్రయోగం — అనువాదకుడు.

అనుబంధం

జి. వి. చిచేరిన్ లేఖపై లెనిన్ రాసిన మార్జినల్ నోట్సు

(మార్చి 14, 1922)

కామ్రేడ్ లెనిన్‌కి

మార్చి 10, 1922

అత్యంత గౌరవనీయులైన వ్లదీమిర్ ఇల్యీచ్,

ఈ కింద సూచించుతూన్న ప్రతిపాదనలను కడవెళ్ళా చదివి, మీ ఆదేశాలను తెలియపరచవలసిందిగా మిమ్మల్ని మరీ మరీ కోరుతున్నాను. "ఒక పాసిఫిస్టు సువిశాలమైన కార్యక్రమంతో" మనం ముందుకు రావాల్సి వుంది. మీద టికి మనం ఇవ్వనున్న ఉపన్యాసంలో[41] ఇదొక ముఖ్యమైన అంశం; కాని ఈ కార్యక్రమం మనకింకా లేదు. మనకున్నదల్లా సెంట్రల్ కమిటీ ఇచ్చిన తొలి ఆదేశాల్లో అక్కడా అక్కడానూ, అసంపూర్ణంగానూ వున్న విషయాలే. ఈ కర్తవ్యాన్ని సమీపించేందుకు నేను చేసిన ప్రథమ యత్నాన్ని ఈ కింద పొందుపరుస్తున్నాను.

అంతర్జాతీయ రంగంలో ఈనాడు రివాజులో వున్న రాజకీయ, ఆర్థిక రూపాలు సామ్రాజ్యవాదులు బహిరంగంగా సాగించుతూన్న దారిదోపిడి కార్యాలను శాశ్వతంగా మరుగుపరచేందుకు ఒక కౌపీనంగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి; అందులోనూ ప్రత్యేకంగా మనపై ఉపయోగించేందుకు ఒక ఆయుధంగా కూడా ఈ రూపాలు ఉపయోగపడుతున్నాయి. ఆంటాంట్ చేతిలో నానా జాతి సమితి కేవలం ఒక పనిముట్టుగానే వుంది, ఆ విధంగానే దీనిని ఆంటాంట్ మనమీద ఉపయోగించింది కూడానూ. బూర్జువా రాజ్యాలకూ సోవియట్ రాజ్యాలకూ మధ్య పంచాయతీ నిలుపడదని మీరు నిరూపించనే నిరూపించారు; అయినప్పు

టికి పాసిఫిమ్మ ఆయుధశాలలో పంచాయతి ఒక అపరిత్యాజ్యమైన ఆయుధం. తూర్పు-చైనీయ రైల్వేని అంతర్జాతీయకరణ చేయడమనేది, దానిని మనదగ్గర మండీ చైనానుండీ అన్యాక్రాంతానికీ, దానిని ఆంటాంట్ కాజేయడానికీ మృదువైన నామం. నోట్లను జారీచేసే విదేశీయ బ్యాంకు ఒకటి రష్యాలో స్థాపన, సార్వత్రిక ఏకైక బంగారవు చెలామణీ యూనిట్టు ప్రవేశంలాగానే, రష్యాలోకి డాలరు ప్రవేశం కూడా అమెరికా కింద సంపూర్ణమైన ఆర్థిక బానిసతనానికి అత్యంత సమర్థవంతమైన ఆయుధమే అయితీరుతుంది.

ఇప్పుడు రివాజులో వున్న ఆధునిక అంతర్జాతీయ రూపాలు సామ్రాజ్యవాదం చేతిలో పనిముట్టుగా మారకుండా వుండాలంటే వాటిలో ఏదో కొంత నవ్యతను మనం ప్రవేశపెట్టాలి. మన అనుభవంవల్లనూ, మన సృజనాత్మక కార్యశీలతవల్లనూ, వీటికి తోడుగా నానాటికి అధికమవుతూన్న సామ్రాజ్యవాద ప్రపంచపు విచ్ఛిత్తి విధానంలో జీవితానికున్న సృజనాత్మక కార్యశీలతవల్లనూ ఈ నవ్యత ఏదో మనకి సమకూరుతుంది. ప్రపంచ యుద్ధం ఫలితంగా పీడిత వలసప్రజల విముక్తి ఉద్యమం మరింత తీవ్రతరమైంది. ప్రపంచ రాజ్యాలు తుత్తునియలుగా విచ్చిపోడానికి సిద్ధంగా వున్నాయి. మన అంతర్జాతీయ కార్యక్రమం పీడిత వలస ప్రజలందరినీ అంతర్జాతీయ పథకంలోకి తీసుకురాగల్గేదిగా వుండాలి. విడివడిపోవడానికీ, లేదా హోమ్ రూల్‌కూ అందరి ప్రజలకూ గల హక్కు గుర్తించబడాలి. 1885 లో జరిగిన ఆఫ్రికన్ కాన్ఫరెన్స్ ఫలితంగా బెల్జియన్ కాంగో ఘోరాలు సంభవించాయి. ఇందుకు కారణం ఆ కాన్ఫరెన్స్‌లో యూరపియన్ రాజ్యాలు నీగ్రోలపట్ల లోకోపకారపరాయణత్వం ప్రదర్శించి అందులో మునిగిపోయాయి. ఇక చివరకు అత్యంత కిరాతకమైన దోపిడీ విధానాన్ని మరుగుపరచేందుకు ఈ లోకోపకారపరాయణత్వం ఒక కౌపీనంగా తయారైంది. యూరపియన్ ప్రజలతో సరిసమాన హోదాలో నీగ్రో, తదితర వలస దేశ

1) ప్రజలు సర్వులూ కాన్ఫరెన్స్‌ల్లోనూ కమీషన్లలోనూ పాల్గొనాలి, తమ అంతరం

నిజం! గిక వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని ఆపుచేసే హక్కు వారికుండాలి—మన అంతర్జాతీయ

2) పథకంలో ఈ నవ్యత వుండాలి. మరొక నవ్యత — కార్మికవర్గపు ఆర్గనైజేషన్లు విధిగా పాల్గొనడం. భవిష్యత్తు యూరపియన్ కాంగ్రెస్‌లో ట్రేడ్‌యూనియన్లు పాల్గొనాలనే డిమాండు ప్రపంచ యుద్ధ కాలంలో వెలువడిన బ్రిటిష్ కార్మిక వర్గపు సార్వత్రంలో చాలా ప్రజామరంజకంగా వుంటూండేది. అఖిల రష్యా ట్రేడ్‌యూనియన్ల సెంట్రల్ కౌన్సిల్ సభ్యులలో ముగ్గురిని మన ప్రతినిధివర్గంలో చేర్చడం

ద్వారా ఈ డిమాండును మనం వాస్తవంగా నెరవేర్చాం. మనం ప్రతిపాదించబోయే
అంతర్జాతీయ ఆర్గనైజేషనులో మూడవ వంతు ఓట్లు ప్రతి ప్రతినిధివర్గంలోనూ
కార్మికవర్గపు ఆర్గనైజేషన్లకి వుండాలనేది స్థిరపడాలని మనం పట్టుపట్టాలి.
అయినప్పటికీ సామ్రాజ్యవాదులు పీడితప్రజలపై పీడితదేశాలపై మోపే భారంనుండి
వాటిని రక్షించేందుకు ఈ రెండు కొత్త అంశాలూ కూడా చాలవు, కారణమేమంటే
వలస ప్రజలలోని ఉన్నత స్తరాలు కూడా, నమ్మకద్రోహులైన కార్మికనాయకులులాగానే,
అచ్చమైన కీలుబొమ్మలే కావడం అతి సులభమే. ఈ రెండింటినీ చేర్చడం భవిష్యత్తు
పోరాటాలకు మార్గాన్ని ఆవిష్కరించడమవుతుంది. వలస ప్రజల విముక్తికోసం పోరాటం
సాగించడమూ, సోవియట్ శక్తికి సహాయపడడమూ సామ్రాజ్యవాద లూటీని ప్రతి
ఘటించడమూ — ఈ కర్తవ్యం కార్మికవర్గ ఆర్గనైజేషన్ల ఎదుట నిలుస్తుంది.
వీటికి ద్రోహం చేసేందుకు నాయకులు ప్రయత్నించుతారు. వేర్వేరు ప్రజల అంత
రంగిక వ్యవహారాల్లో ఈలాగున లంతర్జాతీయ కాన్ఫరెన్సుల, లేక కాంగ్రెస్‌ల నిర్వ్య
వధానమనే సూత్రం ప్రవేశపెట్టాలి. బలహీనులపట్ల బలవంతుల ఐచ్ఛిక సహకారమూ 3)
సహాయమూ, మొదటివారిని రెండవవారికి లోబడినట్లు చేయకుండా వుండే విధంగా
వినియుక్తం కావాలి.

ఫలితంగా అతి ధైర్యమూ, సంపూర్ణంగా నూతనమూ అయిన ప్రతిపాదన
— స్వయంనిర్ణయానికీ సంపూర్ణంగా విడివడిపోయేందుకూ, లేదా హోమ్ రూల్‌కుగల
హక్కు ప్రకటనా, దీనితోపాటుగా యావత్తు మహాసభలో మూడవ వంతు మేరకు
కార్మికవర్గ ఆర్గనైజేషన్లు పాల్గొనడమూ ప్రాతిపదికపై ప్రపంచంలోని సర్వప్రజలూ
సంపూర్ణంగా సరిసమానమైన హోదాతో పాల్గొనే ప్రపంచకాంగ్రెస్ అనే
ప్రతిపాదన — మనకు లభించుతూంది. కాంగ్రెస్ ఉద్దేశ్యం అల్పసంఖ్యాకవర్గంపై
బలవంతం కాదు, సంపూర్ణమైన ఒప్పందం సాధించడమే. కాంగ్రెస్ తనకున్న 4))
నైతిక అధికారం ద్వారా సహాయపడుతుంది. ఆచరణలో, ప్రపంచవ్యాప్త పునరు
ద్ధరణకుగాను మనం ప్రతిపాదించుతూన్న ఆర్థిక కార్యక్రమాన్ని కార్యరూపంలో
పెట్టేందుకు కాంగ్రెస్ టెక్నికల్ కమిషన్లను ఏర్పాటుచేస్తుంది. కచ్చితంగా

నానా జాతి సమితి, లేక జాతుల సంఘం స్థాపన విషయమై ప్రతిపాదించ
బడిన ముసాయిదాలన్నిటిలోనూ, సమితి నిర్ణయాలు నెరవేర్చబడేటట్లు సుస్థిరం
చేయడానికై అవలంబించాల్సిన విధానాలను గురించి కేవలం రెండు తరహాల ప్రతిపా

దనలే వున్నాయి — అన్ని రాజ్యాలూ పంపించిన దళాలతో ఏర్పడిన మిశ్రమ సైన్యాన్ని స్థాపించడం, లేదా ఒక రాజ్యానికి గానీ, అనేక రాజ్యాలకు గానీ దండాత్మకమైన ఆజ్ఞను ఇవ్వడం. మొదటి సందర్భంలో, అనేక రాజ్యాలనుండి వచ్చిన దళాలతో ఏర్పడిన మిశ్రమ సైన్యం నిరుపయోగమే అవుతుంది గనుక ఏదో అనర్థమైనదిగా తయారవుతుంది. రెండో సందర్భంలో, అధికంగా పలుకుబడి వున్న రాజ్యాల సరి కొత్త దిగ్విజయాలను సమర్థించేందుకు ఒక సాకుగా మాత్రమే నానా జాతి సమితి, లేక జాతుల సంఘం ఉపయోగపడుతుంది. కనుకనే బలవంతం, లేదా దండాత్మక కార్యాలు అనే అంశాన్నే సంపూర్ణంగా తొలగించివేసి, ప్రపంచ కాంగ్రెస్‌కు దాని నైతిక అధికారాన్ని మాత్రమే వుంచి, ఒప్పందం కుదిరే ఉద్దేశ్యంగల చర్చావేదికగా వుండేటట్టే అనుమతించడం ఎంతైనా ముఖ్యం. యుద్ధనివారణ పంచాయతి యొక్క కర్తవ్యం. పంచాయతిలో రెండు రకాలున్నాయ — రెండు పక్షాలూ ఐచ్ఛికంగా పంచాయతిదారుడికి, ఉదాహరణకు హేగ్ న్యాయసంస్థకు, విన్నవించుకోవడం; లేదా రెండవ పద్ధతి: గ్రేట్ బ్రిటన్‌కూ సంయుక్త రాష్ట్రాలకూ పంచాయతీ విషయమై జరిగిన ఒడంబడికలోని ఒక నిబంధనలో వున్న ప్రకారం, యుద్ధ ప్రమాదం వుండే సందర్భంలో, రెండు పక్షాలూ విన్నవించుకుతీరాల్సినట్టి ప్రత్యేక కమిషన్లు ఏర్పాటుచేయబడుతాయి, కాని ఒక నిర్ణీత కాలం, ఉదాహరణకు ఒక సంవత్సరం పాటు, ఇవి తమ వ్యవహారాన్ని కొనసాగించినప్పటికీ కూడా వీటి తీర్పు కేవలం సలహా రూపంలోనే వుంటుంది; న్యాయసమ్మతంగా ఏర్పాటుకాబడిన వ్యవధికాలంలో ఉభయ పక్షాల ఉద్రేకాలూ చల్లబడి, విరోధాన్ని సడలింపజేసేందుకుగాను సైనిక చర్య ప్రారంభాన్ని వాయిదా వేయించడమే ఈ రెండవ విధానంయొక్క ఉద్దేశ్యం. మొదటి విధానంలో పంచాయతిదారునికి విజ్ఞప్తిచేసుకోవాలనే నిర్బంధం లేదు, కాని తీర్పు మాత్రం ఇరు పక్షాలనీ బంధించుతుంది. రెండవ విధానంలో పంచాయతిదారునికి నిర్బంధంగా విజ్ఞప్తిచేసుకోవాలి, కాని తీర్పు మాత్రం బంధించదు, కేవలమూ న్యాయసమ్మతంగా స్థిరపరచుకున్న కాలంలో మాత్రమే బంధిస్తుంది.

యథార్థం!

ప్రస్తుతానికి ఈ రెండు ప్రత్యామ్నాయాలలోనూ ఏదో ఒకదానిని మనం అంగీకరించక తప్పదు. హేగ్ న్యాయసంస్థను, దాని అనిర్బంధపు పంచాయతినీ, దాని ఇతర సేవలనూ ప్రపంచ కాంగ్రెస్ తనకింద తీసుకోవచ్చు. పంచాయతీ న్యాయస్థాన సభ్యులలో సగంమంది సామ్రాజ్యవాదులూ, సగం[illegible] [illegible]్యానిస్టులూ

(5)

వుండేందుకుగాను చెరి ఒక పక్షమూ చేతనూ సరిసమాన సంఖ్య సభ్యులు నియమించ 5)
బడినట్టి పంచాయతీ న్యాయస్థానం మాత్రమే పెట్టుబడిదారీ విధాన రాజ్యానికీ
సోషలిస్టు రాజ్యానికీ మధ్య వ్యవహరించగల్గుతుందని మనం పరిగణించుతాం. అదే
సమయంలో, రిపబ్లిక్ రివల్యూషనరీ మిలిటరీ కౌన్సిల్‌తో మనం స్థాపించుకున్న

(6)

థీసిస్‌లపై ఆధారపడినట్టి సాధారణ ఆయుధాల తగ్గింపును మనం ప్రతిపాదించు 6)
తాం; హేగ్, జినీవా సంప్రదాయాలను అభివృద్ధిచేస్తూ, జలాంతర్గాములు, రసా
యనిక వాయువులు, మోర్టారులు, మంటలు విసురుడు సాధనాలు, సాయుధ
ఆకాశయుద్ధాలనూ అంతంచేస్తూన్నట్టి వివిధ నిషేధాలను యుద్ధ నియమాలకు అదనంగా 7)
చేర్చాలని మనం ప్రతిపాదిస్తాం.

ప్రపంచ కాంగ్రెస్‌చే ఏర్పాటుకాబడే టెక్నికల్ కమిషన్లు ప్రపంచవ్యాప్త 8)
పునరుద్ధరణకై విశాల కార్యక్రమా న్నొకదానిని ఆచరణలోకి తెచ్చే కార్యాన్ని నడి
పించుతాయి. ఈ కార్యక్రమం బలాత్కారంగా విధించబడదు. దీనిలో పాల్గొవడం
ఉపయోగకరంగా వుంటుందని మనస్సుకు నచ్చిన ప్రతివారూ ఐచ్ఛికంగా చేసే
ప్రతిపాదనగా వుంటుంది ఇది. బలహీనులకు సహాయం అందజేయడం జరుగుతుంది. 9)
ప్రపంచ రైల్వే మార్గాల నిర్మాణం, నదీ, సముద్ర మార్గాల నిర్ణయం ఈ విధంగా
జరగాలి. వ్యతిరేకులను బలవంతం చేయడం సమ్మతంకాదు కాబట్టి, ఈ మార్గా
లను అంతర్జాతీయం చేయడమనే కార్యక్రమంగా అభివృద్ధి చేయాల్సిన విషయమే
అవుతుంది. అంతర్జాతీయ టెక్నికల్ కమిషన్లు మహామార్గాల నిర్మాణాన్నీ, అంత
ర్జాతీయ నదులపై రవాణాను సక్రమం చేయడానికీ, అంతర్జాతీయ హార్బర్ల ఉప
యోగానికీ, ప్రపంచ సముద్రమార్గాలను సాంకేతికంగా మెరుగుపరచడానికీ ఆర్థిక,
సాంకేతిక సహాయాన్ని ఆ యా దేశాలకు ప్రతిపాదిస్తాయి. లండన్-మాస్కో-
వ్లదివస్తోక్ (పెకింగ్) మహామార్గాన్ని నిర్మించేందుకై పురోగామి దేశాల పెట్టు 10)
బడిని వినియోగించవచ్చునని మనం ప్రతిపాదించి, సర్వులకూ ఉపయోగకరంగా
వుండేందుకు సైబీరియాలో వున్న అగణిత సంపదను ఇది వెలికి తీసుకొస్తుందనీ
మనం విశదీకరించుతాం. ఆర్థిక భూగోళశాస్త్రాన్నీ, వనరులను ప్రణాళికాబద్ధంగా
పంపకం చేయడమునూ ప్రాతిపదికగా కల్గినట్టి ప్రపంచ పునరుద్ధరణకు బలవం
తులు బలహీనులకు సహాయం అందజేయడమే మౌలిక మాత్రమవుతుంది. బలవంతుల

సహాయంతో ఆర్థికంగా బలహీనస్థితిలో వున్న దేశాల అభివృద్ధి ఫలితంగా మాత్రమే
ప్రపంచానికంతటికీ బంగారపు చెలామణీ యూనిట్లు ప్రాదుర్భవించగల్గుతుంది;
ప్రపంచవ్యాపిత వినాశం బలమైన దేశాలకు కూడా హానికరమే, ఈలాగున అమెరి
కాలో సహితమూ ఇదివరకెన్నడూ ఎరగని నిరుద్యోగాన్ని తీసుకొస్తుంది, కనుకనే
ఈ అభివృద్ధి అందరి ప్రయోజనాలకూ అనుగుణ్యంగానే వుంటుంది. బలహీనులకు
సహాయంచేస్తూ, బలవంతులు తమ కోసం మార్కెట్లనూ, ముడిపదార్థాల మూలా
ధారాలనూ తెరచినవారవుతారు. దీనిని మనసులో వుంచుకుని, అమెరికన్ బ్యాంకుల
11) ఖజానా కొట్లలో ప్రస్తుతం మూలుగుతూన్న బంగారాన్ని ప్రణాళికాబద్ధమైన
పంపకాన్ని మనం ప్రతిపాదించుతాం. అన్ని దేశాలమధ్య ఈ ప్రణాళికాబద్ధమైన
బంగారం పంపకాన్ని ఆర్డర్లూ, వర్తకమూ, లోటు పదార్థాల సరఫరాయొక్క ప్రణా
ళికబద్ధమైన పంపకంతో,సాధారణంగానూ,వినాశానికి గురైన దేశాలకు సర్వతోముఖమైన
ఆర్థిక సహాయంతోనూ మిళితం చేయాల్సి వుంటుంది. ఈ సహాయం అప్పు రూపంలో
12) వుండవచ్చు, ఎందుచేతంటే ప్రణాళికాబద్ధమైన ఆర్థికవ్యవస్థలో పెట్టుబడి
డబ్బుపై ప్రతిఫలం కొద్ది సంవత్సరాల్లోనే బార్టర్-ఇన్‌స్టిట్యూట్ ప్రణాళిక (కీన్స్)
సెంట్రాల్‌ష్టెల్లె, లేక జాతీయ వర్తక కేంద్రాలు ఈ శీర్షికకింద వస్తాయి. వేర్వేరు
వర్తకులు బదులు ఒకే ఒక సెంట్రాల్‌ష్టెల్లెతో జర్మనీ మనను ప్రతిఘటించిన
పక్షంలో మనకు చిక్కే కల్గుతుంది, ఎందుచేతంటే పెచ్చు ధరలకు నాసి సామాన్లను
మనమీద రుద్దడానికి జర్మనీకి అవకాశం చిక్కుతుంది. అయినప్పటికీ, సెంట్రాల్
ష్టెల్లె అత్యవసర సరకులను ప్రణాళికాబద్ధంగానూ, ప్రపంచవ్యాప్తంగానూ పంపకం
13) చేసేందుకు ఉపకరణాలే బలవంతులచే బలహీనులకు సహాయం అందజేయడంలో
సాధనాలు గనుక అయిన పక్షమందు, ఆర్థిక పునరుద్ధరణకై విస్తృత కార్యక్రమంలో
అవి అత్యావశ్యకమైన అంశాలుగానే వుంటాయి. అమెరికా మనకు పంపించిన గోధు
మట అంతర్జాతీయంగా ఆహార వస్తువులను పంపకం చేయడంలో తొలి ప్రారంభ
మన్నమాట. యుద్ధం రోజుల్లో పాక్షికంగా ప్రణాళికాబద్ధమైన ఇంధనపు
పంపకం ఆంటాంట్‌లోనే వుంటూండేది; నూనె, నేలబొగ్గు వ్యవస్థాబద్ధమైన
పంపకం విస్తృత కార్యక్రమంలో ఒక ప్రధానాంశంగా ఏర్పడాలి, కాని ఈ విషయంలో
కూడా బలవంతము, హింస అనే అంశాన్ని పూర్తిగా తొలగించివేయడం అవసర
మవుతుంది. అంతర్జాతీయ టెక్నికల్ కమిషన్లు ఇంధనమూ, శక్తి వనరుల ప్రణా
ళికాబద్ధమైన పంపకానికై కార్యక్రమాన్ని రేఖాకృతిలో తయారుచేయాల్సి

వుంటుంది. ఈ అంశాలను అన్నిటిని కలిపి తీసుకున్నప్పుడు, బూర్జువా వ్యవస్థ కింద సిద్ధాంతరీత్యా ఏదైతే సాధ్యమవుతుందో, కాని చారిత్రకంగా పరిమితమైన వాస్తవికతలో జాతీయ అహంభావాన్నీ, పెట్టుబడిదారీ అల్పజనపరిపాలనా విధానపు దారిదోపిడి కృత్యాలనూ ఏదైతే ఎదుర్కొనాల్సి వుంటుందో దాని చిత్రాన్ని ప్రదర్శిం చుతుంది.

కమ్యూనిస్టు నమస్కృతులతో
గియోర్గి చిచేరిన్.

జి. వి. చిచేరిన్‌కు వి. ఐ. లెనిన్ రాసిన లేఖ

14.III.1922

కామ్రేడ్ చిచేరిన్,

మార్చి 10 వ తేదీగల మీ లేఖ చదువుకున్నాను. పాసిఫిస్టు కార్యక్రమానికి ఆ లేఖలో మీరే దివ్యమైన రేఖాకృతిని ఇచ్చారని నాకు తోస్తూంది.

అసలు కళాకౌశలం అంతా ఎందులో వుందంటే, సమావేశం భగ్నమయే ముందే[42] (శీఘ్రంగా భగ్నంచేసేందుకే "వాళ్ళు" ఏర్పాటు చేసుకుంటే), మన కార్యక్రమాన్నీ మన వాణిజ్య ప్రతిపాదనలనూ స్పష్టంగానూ ఘంటాపథంగానూ ప్రకటించడంలోనే వుంటుంది. మీకూ మన ప్రతినిధివర్గానికీ ఈ నేర్పు వుంది.

నా అభిప్రాయంలో మీకప్పుడే సుమారు పదమూడు అంశాలున్నాయి (మీ లేఖకు నేను రాసిన మార్జినల్ నోట్సును పంపిస్తున్నాను); అవి దివ్యంగా వున్నాయి.

"విస్తృతమూ, సంపూర్ణమూ అయిన కార్యక్రమం ఒకటి మాకుంది!" అని మనం చెప్పేటప్పుడు అందరిలోనూ జిజ్ఞాస రేకెత్తుతుంది. దానిని ప్రకటించడానికి మనకి వీల్లేకుండా వాళ్లు చేస్తే, మన నిరసనను మనం తెల్పుతూ, దానిని మనం ప్రచురించుతాం.

ప్రతిసారీ "రవంత మినహాయింపు" వుంటూండాలి: మాకు, కమ్యూనిస్టులకి మా సొంత కార్యక్రమమే వుంది (III వ ఇంటర్నేషనల్), కాని వర్తకులుగా రెండవ, అనగా బూర్జువా శిబిరంలో (IIవ, $2^1/_2$ ఇంటర్నేషనల్‌లను అందులోనే జమకట్టుతూ) వున్న పాసిఫిస్టులకు ఊత ఇవ్వడం (పదివేల పాళ్లలో ఒక్కపాలు అవకాశమే ఉన్నప్పటికి సహితమూ) మా విధి అని మేం భావించుతున్నాం.

అది విషపూరితంగానూ, మళ్ళీ "సాహిత్యంగానూ" వుంటుంది, శత్రువు మనోధైర్యాన్ని చెడగొట్టేందుకు పనికొస్తుంది కూడానూ.

ఈ ఎత్తుగడతో ఒకవేళ జినోవాలో మనం జయం సాధించలేకపోయినప్పటికి సహితమూ, మనమే గెలుస్తాం. మనకు లాభంలేని బేరంలోకి మనం దిగం.

కమ్యూనిస్టు నమస్కృతులతో
భవదీయుడు
లెనిన్

14/III

తాజాకలం. కామ్రేడ్ చిచేరిన్, మరొక విధంగా కూడా మనం విషపూరితంగానూ, (మర్శీ "సాహిత్యంగానూ") ఎందుకుండకూడదు?

అన్ని యుద్ధ రుణాలనూ రద్దుచేయడము (§14), (మన పదమూడు అంశాల ప్రాతిపదికపైన) వెర్సెయిల్స్ సంధినీ అన్ని యుద్ధ సంధులనూ పునఃపరిశీలన (§15) మనం ప్రతిపాదిస్తాం,

వర్తకులుగా మనం ఇక్కడ హాజరయాం కాబట్టి, అధికసంఖ్యాకవర్గపు వోట్ల బలంతో అల్పసంఖ్యాకవర్గాన్ని అణచివేయడంద్వారా కాకుండా, అంగీకారం ప్రాతిపదికపైనే, వర్తకపు ప్రాతిపదికపైనే తప్ప ఇక్కడ మనం మరే సూత్రాన్నీ ముందుకు తీసుకురాలేం. మన ఉద్దేశ్యం సంయుక్త రాష్ట్రాలపై అధికసంఖ్యాకవర్గపు వోటు సంపాదించడం కాదు; మనం వర్తకులం, ఆ దేశాన్ని ఒప్పించడమే మన ఉద్దేశ్యం!! అన్ని దేశాలనూ ప్రశ్న అడగవచ్చు, అంగీకరించని వారిని అందుకు ఒప్పించేందుకు ప్రయత్నించవచ్చు. సాహిత్యమూ, బూర్జువా వర్గంపట్ల అనంగీకృతమూ. మనం "సాహిత్యంగానే" వాళ్లకి తలవంపులూ అవమానమూ కల్గేటట్టు చేస్తాం.

రూపాంతరం: అల్పసంఖ్యాకవర్గంలో (జనసంఖ్య దృష్ట్యా) వున్న దేశాలు, అధికసంఖ్యాకవర్గంలో వున్న దేశాలకు లొంగివుండాలనే విషయాన్ని బూర్జువా, సోవియట్ శిబిరాలు (ప్రైవేటు ఆస్తిని గుర్తించే శిబిరమూ, గుర్తించని శిబిరమూ) రెండింటిలోనూ ఒక్కొక్కదానితో వేర్వేరుగా ప్రతిపాదించవచ్చు.

ముసాయిదానూ, రూపాంతరాన్నీ రెండింటినీ ప్రతిపాదించండి.

Les rieurs seront avec nous!*

అనుబంధం: రుణపత్రందార్లు చిన్న ఆసాములు, కార్మికులు అని కచ్చితంగా, కల్పితంగా కాకుండా, రుజువు పరచబడిన పక్షమందు దీని ఉపసంహరణ.

---

* నవ్వేవాళ్లు మన పక్షమే వుంటారు. — సం.

** ఈ గుర్తు లేఖ వాచకంలో లేదు. — సం.

వివరణలు

[1] రెండవ అఖిల రష్యా కార్మిక సైనిక సోవియట్ల ప్రతినిధుల మహాసభ పెట్రోగ్రాడ్‌లో 1917 అక్టోబరు 25 (నవంబరు 7) రాత్రి 10 గంటల 45 నిమిషాలకు ప్రారంభమైంది. మహా సభకు 649 ప్రతినిధులు హాజరయ్యారు; వీరిలో 390 మంది బోల్‌షెవిక్‌లు. బూర్జువా తాత్కాలిక ప్రభుత్వం కూలదోయబడిందనీ, రాజ్యాధికారశక్తి కార్మిక సైనిక రైతు ప్రతినిధుల సోవియట్లకు బదిలీ అయిందనీ మహాసభ ప్రకటించింది. మహాసభ శాంతిని గురించి ఉత్తర్వును ఆమోదించింది; ధర్మబద్ధమైనట్టీ, ప్రజాస్వామికమైనట్టీ శాంతి స్థాపనకై తక్షణ సంప్రతింపులను ప్రారంభించాల్సినదిగా యుద్ధం సాగించుతూన్న ప్రజలందరకూ ఈ ఉత్తర్వు విజ్ఞప్తిచేసింది. మహాసభ భూమిని గూర్చిన ఉత్తర్వును కూడా ఆమోదించింది; ఈ ఉత్తర్వు భూస్వాముల ఎస్టేట్లను రద్దుచేసి, భూమిని ప్రజల ఆస్తిగా చేసివేసింది. సోవియట్ ప్రభుత్వాన్ని, అనగా ప్రజా కమిస్సార్ల కౌన్సిల్‌ను మహాసభ ఏర్పరచింది; ఈ కౌన్సిల్‌కు లెనిన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. పుట 26.

[2] 1917 మార్చి 14 (27)న జరిగిన కార్మిక, సైనిక ప్రతినిధుల పెట్రోగ్రాడ్ సోవియట్ సమావేశంచే (అప్పట్లో మెన్‌షెవిక్‌లూ, సోషలిస్టు-రివల్యూషనరీలూ వీటిలో అధికసంఖ్యాక వర్గంలో వున్నారు) "సర్వప్రపంచ ప్రజలకూ" విజ్ఞప్తి చేసిన ప్రణాళికను గురించి లెనిన్ ఇక్కడ ప్రస్తావించుతున్నాడు. ప్రణాళికలో ఈ విధంగా వుంది: "ఏ విధంగానైతే రష్యన్ ప్రజ జారిస్టు నిరంకుశపరిపాలనను వదలించుకుందో అదే విధంగా మీపై అర్ధనిరంకుశ విధానం మోపిన గాటిని మీరు కూడా వదలించుకోవాల్సిందిగా మీకు పిలుపు ఇస్తున్నాం; రాజులూ, భూస్వాములూ, బ్యాంకర్ల చేతుల్లో దిగ్విజయపు, బలప్రయోగపు ఉపకరణంగా ఉపయోగపడేందుకు నిరాకరించండి." విప్లవాత్మక ప్రజారాశుల ఒత్తిడికి తలఒగ్గి ఆమోదించబడిన ఈ ప్రణాళిక, శాంతి స్థాపనకై కార్యాచరణకు దిగమని యుద్ధం సాగించుతూన్న అన్ని దేశాల కార్మిక ప్రజలకూ విజ్ఞప్తిచేసిందే కాని, యుద్ధం యొక్క పరరాజ్యకబళనా స్వభావాన్ని బట్టబయలు చేయలేదు, కాగా వాస్తవానికి బూర్జువా తాత్కాలిక ప్రభుత్వంచే సామ్రాజ్యవాద యుద్ధం కొనసాగింపును సమర్థించిది కూడానూ. పుట 31.

[3] రెండవ అఖిల రష్యా సోవియట్ల మహాసభ నిర్ణయం అనుసరించి, విదేశ వ్యవహారాల ప్రజా కమిస్సారియట్ జారిస్టు రష్యా, సామ్రాజ్యవాద రాజ్యాలమధ్య జరిగిన రహస్య సంధులను, 1917 డిశంబరులో ప్రచురించింది. వెనుకటి విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ పాత కవిలె కట్టల్లో వున్న సంధిపత్రాలూ, ఇతర రహస్యపు దస్తావేజాలూ నూటికి పైగా వెలికితీసి, వాటిని భేదించి, ప్రచురించడం జరిగింది. మొదట అవి దినపత్రికలల్లో అచ్చుపడ్డాయి, తరువాత వాటిని తొమ్మిది సంపుటాలలో ప్రచురించారు. మొదటి ప్రపంచ యుద్ధంయొక్క సామ్రాజ్యవాద స్వభావాన్ని బయటపెట్టడంలో రహస్య సంధుల ప్రచురణ ముఖ్యమైన పాత్రను నిర్వహించింది. పుట 33.

[4] దుహోనిన్ – జారిస్టు సేనలో జనరల్, రాజరికవాది; తాత్కాలిక ప్రభుత్వంచే 1917 సెప్టెంబరులో సుప్రీమ్ కమాండర్-ఇన్-చీఫ్‌కు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించబడ్డాడు. అక్టోబరు సోషలిస్టు విప్లవం జరిగిన తరువాత దుహోనిన్ తానే సుప్రీమ్. కమాండర్-ఇన్-చీఫ్‌గా ప్రకటించుకుని, సోవియట్ రాజ్యాధికారశక్తికి వ్యతిరేకంగా విప్లవప్రతిఘాత తిరుగుబాటును సంఘటితపరచడానికి ప్రయత్నించాడు. శాంతి సంప్రతింపులను ప్రారంభించేందుకై యుద్ధచర్యలను విరమించవలసినదిగా 1917 నవంబరు 7 (20) న ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ జారీచేసిన ఆదేశాలను శిరసావహించేందుకు ఇతడు తిరస్కరించిన కారణంగా ఇతనిని ఉద్యోగంనుండి తొలగించివేశారు. పుట 36.

[5] సుప్రీమ్ కమాండ్‌కీ ప్రజాకమిస్సార్ల కౌన్సిల్ ప్రతినిధులకూ 1917 నవంబరు 8–9 (21–22) న డైరెక్ట్ టెలిగ్రాఫ్ లైన్ ద్వారా జరిగిన సంప్రతింపుల వాచకం, 1917 నవంబరు 7 వ తేదీగల "సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఇజ్వేస్తియ" వార్తాపత్రిక, నెం. 221 సంచికలో ప్రచురించబడింది (చూ. వి.ఐ. లెనిన్, "రచనలు", 26 వ సంపుటి). పుట 36.

[6] రొమానొవ్ – రెండవ నికొలస్, రష్యా చక్రవర్తి, 1917 లో ఫిబ్రవరి బూర్జువా డెమోక్రాటిక్ విప్లవంచే ఇతడు రాజ్యభ్రష్టుడుకాబడ్డాడు.

రస్పూతిన్ – రెండవ నికొలస్‌కూ, అతని భార్య అలెక్సాండ్ర ఫ్యోదొరొవ్నకూ ఇష్టుడు. ఇతడు రైతు కుటుంబంలో పుట్టాడు, సైబీరియాలో తొబోల్స్క్ గుబేర్నియా ఇతని జన్మస్థానం; తనకు "యోగదృష్టి" వుందనీ, తానొక "రోగోపశమనకారి"ననీ ప్రకటించుకుని, ఆస్థానవర్గాలలోకి ప్రవేశం సంపాదించుకుని, రాచకార్యాల్లో గణనీయమైన పలుకుబడిని

చలాయించాడు. రస్పూతిన్ జీవితమూ, ఆస్థానంలో అతని కార్యకలాపాలూ జారిస్టు రష్యా పాలకవర్గాల నైతిక పతనాన్ని ప్రత్యక్షంగా నిరూపించాయి. రస్పూతిన్‌కు జార్‌పైగల ప్రభావానికి కినుక వహించిన ఒక రాజరికవాదుల గ్రూపు అతనిని 1916 డిశంబరులో హత్య చేసింది. పుట 39.

[7] బ్రెస్ట్-లిటోవ్స్క్ నగరంలో 1917 నవంబరు 20 (డిశంబరు 3) న సోవియట్ రష్యా, జర్మనీల మధ్య ప్రారంభమైన శాంతి సంప్రతింపులను గురించి లెనిన్ ఇక్కడ ప్రస్తావిస్తున్నాడు. పది రోజుల పాటు యుద్ధచర్యల విరమణ జరిగేందుకుగాను ప్రాథమిక అంగీకారం నవంబరు 22 (డిశంబరు 5) న కుదిరింది; ఇరవై ఎనిమిది రోజులపాటు యుద్ధ విరమణకై డిశంబరు 2 (15) న ఒప్పందం కుదిరింది. సోవియట్ ప్రభుత్వం గట్టిగా పట్టుపట్టిన ఫలితంగా, జర్మనీ తన సైనికబలాలను రష్యానుండి పశ్చిమ యుద్ధరంగానికి తరలించకుండా వుండేందుకు అంగీకరించింది. పుట 39.

[8] రాబిన్స్, రేమండ్ – కర్నల్, అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజాజీవితంలో ఒక ప్రముఖ వ్యక్తి; 1917–1918 లో రష్యాకు పంపబడిన అమెరికన్ రెడ్ క్రాస్ బృందం అధిపతి. సోవియట్ రాజ్యాధికారశక్తి పట్ల సానుభూతి ప్రదర్శించాడు; లెనిన్‌ను కలుసుకున్నాడు. సోవియట్ రష్యా గుర్తింపుకూ, సోవియట్ రష్యాతో దౌత్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల స్థాపనకూ సుముఖంగా అతడు 1920 లలోనూ 1930 లలోనూ తన అభిప్రాయాన్ని వెల్లడించుతూ మాట్లాడాడు. పుట 41.

[9] పెట్టుబడిదారీ రాజ్యాలతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను అభివృద్ధి చేసుకుందుకై సోవియట్ ప్రభుత్వం 1918 లో విపులమైన ప్రణాళికలను సిద్ధంచేసేందుకు పూనుకుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలతో ఆర్థికసంబంధాలను అభివృద్ధి చేసుకునే కార్యానికి గణనీయమైన ప్రాముఖ్యత ఇవ్వబడింది. ప్రజా ఆర్థిక సుప్రీమ్ కౌన్సిల్ ఆర్థిక కమిషన్ నియమించిన విదేశ వాణిజ్య కమిటీచే (1918 మే 12 తేదీగల) సోవియట్ రష్యా అమెరికా సంయుక్త రాష్ట్రాల మధ్య "ఆర్థికసంబంధాల అభివృద్ధికై ప్రణాళిక" సవివరంగా తయారుచేయబడింది; అమెరికా సంయుక్త రాష్ట్రాలనుండి దిగుమతిచేసుకున్న సరుకులకు చెల్లింపుకై, కొన్ని నిర్దిష్ట షరతులననుసరించి అమెరికన్ వ్యాపారస్థులకు రాయితీల మంజూరును ఈ ప్రణాళిక ఉద్దేశించింది. ఇతర దేశాలతో కూడా ఆర్థిక సంబంధాలను స్థాపించుకుందుకు సోవియట్ ప్రభుత్వం కృషిచేసింది. సోవియట్ రష్యా, పెట్టుబడిదారీ దేశాల మధ్య

వాణిజ్యాభివృద్ధికై తయారుచేయబడిన ప్రణాళికలను ఆంటాంట్ దేశాలు సాగించిన వ్యవధావ, ఆర్థిక దిగ్బంధనలు భగ్నం చేసివేసింది. పుట 41.

[10] లెనిన్‌ను యునైటెడ్ ప్రెస్ ఏజన్సీ అడిగిన ఐదు ప్రశ్నలూ ఇవి: "(1) అంతరంగిక, వైదేశిక విధానాలపై ప్రభుత్వంయొక్క తొలి కార్యక్రమంలోనూ, ఆర్థిక కార్యక్రమంలోనూ చిన్న మార్పులనూ, లేదా పెద్ద మార్పులనూ వేటినైనాసరే రష్యన్ సోవియట్ రిపబ్లిక్ ప్రవేశపెట్టిందా? ఆ మార్పులు ఎప్పుడు ప్రవేశపెట్టబడ్డాయి? అవి ఏవేవి? (2) రష్యా సరిహద్దులకు ఆవలనున్న ఆఫ్ఘనిస్థాన్, ఇండియా, ఇంకా ఇతర ముస్లిమ్ దేశాలలో రష్యన్ సోవియట్ రిపబ్లిక్ ఎట్టి ఎత్తుగడలను అనుసరించుతుంది? (3) అమెరికా సంయుక్త రాష్ట్రాలూ జపాన్‌ల సందర్భంలో ఎట్టి రాజకీయ, ఆర్థిక లక్ష్యాలను మీరు అనుసరించుతారు? (4) కోల్చాక్, డెనికిన్, మన్నెర్‌హైమ్‌లతో ఎట్టి షరతులపై శాంతిని స్థాపించుకుందుకు మీరు సంసిద్ధులు? (5) ఇంకా మరే సంగతులనైనా అమెరికన్ ప్రజాభిప్రాయం ఎదుట మీకు తీసుకురావలని వుందా?

ఐదవ ప్రశ్నకు లెనిన్ ఇచ్చిన సమాధానాన్ని, "A Statement and a Challenge" [''ఒక వివరణమూ ఒక సవాలూ''] అనే శీర్షిక ఇచ్చిన ఒక వ్యాసంలో వామపక్షపు సోషలిస్టు మాసపత్రిక "The Liberator" [''విమోచనకారుడు''] 1919 అక్టోబరులో ప్రచురించింది. లెనిన్ ఇచ్చిన సమాధానాలను యునైటెడ్ ప్రెస్ ఏజన్సీ పత్రికలకు విడుదలచేసిందనీ, కాని ఐదవ ప్రశ్నకిచ్చిన సమాధానాన్ని వదలిపెట్టేసిందనీ ఈ మాసపత్రిక ఒక సంపాదకీయ వివరణలో రాసింది. పుట 42.

[11] ఆంగ్లో-ఫ్రెంచి డబ్బుతో చెకొస్లొవాక్‌లకు లంచాలివ్వడం — మెన్‌షెవిక్‌ల, సోషల్-రివల్యూషనరీల పూర్తి సహకారంతో ఆంటాంట్ సామ్రాజ్యవాదులు చెకొస్లొవాక్ ఆర్మీ కోర్‌చే చేయించిన విప్లవప్రతీఘాత కృత్యాలకు ఇది వర్తించుతూంది.

జర్మన్‌లకు వ్యతిరేకంగా యుద్ధంచేసేందుకని, 1917 లో తాత్కాలిక ప్రభుత్వం చెక్, స్లొవాక్ యుద్ధ ఖైదీలను సంఘటితపరచి, చెకొస్లొవాక్ ఆర్మీ కోర్‌ను ఏర్పాటుచేసింది. అక్టోబరు సోషలిస్టు విప్లవం తరువాత, రష్యన్ విప్లవప్రతీఘాతకులూ, ఆంగ్లో-ఫ్రెంచి సామ్రాజ్యవాదులూ ఈ కోర్‌ను సోవియట్ రాజ్యాధికారశక్తిపై పోరాడ్డానికి ఉపయోగించుకున్నారు. ఈ సైన్యం 1918 మేలో ఎదురుదాడి ప్రారంభించింది. చెకొస్లొవాక్‌ల సహాయంతో వైట్‌గార్డ్‌లు వోల్గ ప్రాంతం, ఉరాల్, తరువాత సైబీరియానూ పట్టుకున్నారు. ఈ సైన్యంలోని విప్లవప్రతీఘాతక ఆఫీసర్లు సాగించిన సోవియట్ వ్యతిరేక ప్రచారం చెక్,

స్లోవాక్ యుద్ధఖైదీలలో గణనీయమైన సంఖ్యను మోసపుచ్చలేకపోయింది; వారిలో సుమారు 12,000 ఎర్రసైన్యంలో చేరి యుద్ధంచేశారు.

1918 అక్టోబరులో వోల్గ ప్రాంతాన్ని ఎర్రసైన్యం విముక్తిచేసింది, 1919 అంత్యంలో కొల్చాక్ అణచివేయబడడంతో, చెకొస్లోవాక్ కోర్‌యొక్క విప్లవప్రతిఘాత కార్యాలు అంతమొందాయి.

మన్నెర్‌హైమ్ ఫిన్‌లాండ్‌దేశపు అభివృద్ధి నిరోధక రాజకీయవేత్త, 1917 వరకూ జారిస్టు సైన్యంలో జనరల్. 1918 లో ఇతడు విప్లవప్రతీఘాతక ఫిన్నిష్ వైట్ ఆర్మీకి నాయకత్వం వహించాడు; ఈ సైన్యం చేతనూ, జర్మన్ వ్యవధాతల చేతనూ ఫిన్‌లాండ్‌లో కార్మికుల విప్లవం అణచివేయబడింది. ఫిన్‌లాండ్ విప్లవప్రతిఘాతకుల సోవియట్ వ్యతిరేక దుస్సాహసికకృత్యాలకు నాయకత్వం వహించినవారిలో ఇతడొకడు.

దెనీకిన్ – జారిస్టు సేనలో జనరల్, 1918–1920 కాలంలో భూస్వాములూ బూర్జువా వర్గంచే సంఘటితపరచబడిన రష్యన్ విప్లవప్రతీఘాత నాయకులలో ఒకడు. మాస్కోపై దక్షిణ రష్యా వైట్‌గార్డ్ సేనల విజృంభణకు సర్వసేనాధిపత్యం వహించాడు; వైట్‌గార్డ్ సేనలు పూర్తిగా ఓడిపోయాయి. పుట 43.

[12] కొల్చాక్ – జారిస్టు యుద్ధనౌకాదళంలో ఎడ్మిరల్, రాజరికవాది. అక్టోబరు సోషలిస్టు విప్లవం తరువాత ఇతడు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, ఫ్రాన్సుల సహాయంతో, తాను రష్యా దేశపు సార్వభౌమ పరిపాలకుడనని ప్రకటించుకుని, ఉరాల్, సైబీరియా, దూర ప్రాచ్యంలో (1918 అంత్యంనుండి 1920 తొలి రోజులవరకూ) భూస్వాముల, బూర్జువా వర్గపు నియంతృత్వానికి నాయకత్వం వహించాడు. 1920 ఫిబ్రవరిలో ఇర్‌కూట్స్క్ మిలిటరీ రివల్యూషనరీ కమిటీ ఇతనికి మరణశిక్ష విధించింది, తత్ప్రకారం తుపాకులతో కాల్చివేయబడ్డాడు. పుట 44.

[13] బుల్లిట్, విలియమ్ అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు విల్సన్ ఆదేశంపై 1919 మార్చిలో శాంతి విషయమై సోవియట్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపాడు. అమెరికా సంయుక్త రాష్ట్రాలూ, బ్రిటనూ సమర్పించిన ప్రతిపాదనలకు సోవియట్ ప్రభుత్వం కొన్ని మార్పులూ కూర్పులూ చేసిన తదుపరి ఒప్పందపు ముసాయిదా ఒకటి తయారుచేయబడింది. ఒప్పందపు ముసాయిదాలో ఈ కింది విషయాలు సూచించబడ్డాయి: రష్యాలో మనుతూవున్న అన్ని ప్రభుత్వాలనూ అవి ఆక్రమించుకుని వుండిన భూభాగాలపై నిలబెట్టి వుంచడం; వర్తకపు సంబంధాల స్థాపన; అన్ని రైల్వేమార్గాలపైనా నిరాఘాటమైన రవాణా సాగించడానికీ, వెనుకటి రష్యన్ సామ్రాజ్యానికి చెంది వుండిన అన్ని రేవుల ఉపయోగానికీ

సోవియట్ ప్రభుత్వానికి గల హక్కు; వాగ్దానాలు. ఒప్పందం జరిగిన <u>వెనువెంటనే</u> (రష్యన్ సేన డిమోబిలైజ్ చేయబడిన పిదప మాత్రమే అని ఆంటాంట్ ప్రతిపాదించినట్లుగా కాకుండా) రష్యానుండి అన్ని విదేశ సైనికబలాలూ వైదొలగాలనీ, సోవియట్‌వ్యతిరేక ప్రభుత్వాలకు ఇక తదుపరి సైనిక సహాయం అందజేయబడకూడదనే విషయం ఒప్పందంలో చేర్చబడాలనీ సోవియట్ ప్రభుత్వం ప్రతిపాదించింది.

1919 వసంతకాలంలో కొల్చాక్ ఎదురుదాడి ప్రారంభించడమూ, తమ్మాలంగా సోవియట్ సైనిక పరాజయం తప్పదని బ్రిటన్, సంయుక్త రాష్ట్రాల, ప్రభుత్వాలు ఆశించి వుండడం కారణంగా ఇవి సోవియట్ ప్రభుత్వపు ప్రతిపాదనలను నిరాకరించాయి. బుల్లిట్ స్వదేశం తిరిగి చేరుకోగా అతడిని చూచేందుకు విల్సన్ నిరాకరించాడు; కాగా బోల్‌షెవిక్‌లతో సంప్రతింపులు జరపవలసినదిగా తాను ఎవ్వరికీ అధికారమివ్వలేదని లాయిడ్ జార్జి పార్లమెంటులో ప్రకటించాడు. పుట 44.

[14] ప్రఖ్యాతివడసిన ఆర్క్‌టిక్ ఆవిష్కర్త, ప్రజాజీవితంలో ప్రముఖ వ్యక్తి అయిన ఫ్రిట్‌యోఫ్ నాన్‌సెన్ పేర విదేశవ్యవహారాల ప్రజా కమిస్సార్ జి. వి. చిచేరిన్ 1919 మే 7 న పంపిన రేడియో సందేశానికి ఇది వర్తించుతూంది. 1919 మార్చి 4 న లెనిన్ పేర నాన్‌సెన్ పంపిన రేడియో సందేశానికి ఇది జవాబు. ఆహార వస్తువులతోనూ మందులతోనూ రష్యాకు సహాయంచేసేందుకై ఒక అంతర్జాతీయ కమిషనును సంఘటితపరచడమును నాన్‌సెన్ ప్రతిపాదించాడు. రష్యాలో యుద్ధకార్యాలు అంతమవాలనే షరతుపై ఆంటాంట్ ప్రభుత్వాలు ఈ కమిషన్ కార్యాలలో సహాయపడడానికి ఇష్టపడుతున్నాయని అతడన్నాడు. ఈ ప్రణాళికను సోవియట్ ప్రభుత్వం అంగీకరించుతుందనీ, కాని రష్యా సరిహద్దు ప్రాంతాలలో వున్న వైట్ గార్డ్ విప్లవప్రతిఘాత ప్రభుత్వాలను నిలబెట్టి వుంచేందుకు ఒక యత్నంగా దీనిని సోవియట్ ప్రభుత్వం భావించడం కారణంగా, ఆంటాంట్ పెట్టిన షరతును సోవియట్ ప్రభుత్వం నిరాకరించుతూందనీ నాన్‌సెన్ పేర పంపిన సమాధానంలో చిచేరిన్ తెలియజేశాడు. యుద్ధకార్యాల విరమణ గురించి సంప్రతింపులను జరిపేందుకు తాను అంగీకరించుతున్నాననీ, కాని ఈ సంప్రతింపులతో పాటుగా వ్యవధానమూ అంతర్యుద్ధమూ నిలిపివేతకు సంబంధించిన అన్ని ప్రశ్నలూ కూడా చర్చించబడాలనీ సోవియట్ ప్రభుత్వం ఒక షరతు పెట్టింది. సోవియట్ ప్రతిపాదనకు ఆంటాంట్ ప్రభుత్వాలు ఎట్టి ప్రత్యుత్తరమూ ఇవ్వలేదు. పుట 44.

[15] "అమెరికన్ కార్మికులకు" అనే శీర్షికతో లెనిన్ రాసిన లేఖ; "రచనలు", 4 వ రష్యన్ కూర్పు 28 వ సంపుటిలో పొందుపరచబడింది. పుట 47.

[16] చూ. 13 వ వివరణ. పుట 49.

[17] ఈ కాన్ఫరెన్స్ మాస్కోలో 1919 డిశంబరు 2 నుండి డిశంబరు 4 వరకూ జరిగింది. డిశంబరు 2 వ జరిగిన సమావేశంలో, అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానపు ముసాయిదాను లెనిన్ ప్రతిపాదించాడు. ముసాయిదాను కాన్ఫరెన్స్ ఆమోదించింది, ఈ విషయాన్ని ఏడవ అఖిల రష్యా సోవియట్ల మహాసభకు ఇచ్చిన నివేదికలో లెనిన్ తెలియజేశాడు; ఆంటాంట్ దేశాలతో శాంతి స్థాపనకై ప్రతిపాదనలుగా దీనిని మహాసభ ఏకగ్రీవంగా అంగీకరించింది. ఈ తీర్మానం 1919 డిశంబరు 6 వ తేదీ పత్రికలలో ప్రచురించబడి, డిశంబరు 10 వ ఆంటాంట్ ప్రభుత్వాలకు పంపబడింది. ఏడవ సోవియట్ల మహాసభ చేసిన శాంతి ప్రతిపాదనలను పరిశీలించడానికి బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వాలు నిరాకరించాయి. పుట 51.

[18] చిచేరిన్ — విదేశ వ్యవహారాల ప్రజా కమిస్సార్. పుట 53.

[19] చూ. 17 వ వివరణ. పుట 54.

[20] ఈ ప్రశ్నలను బూర్జువా వార్తాపత్రిక "New York Evening Journal" ప్రతినిధి బెర్లిన్‌నుంచి రేడియో ద్వారా లెనిన్‌కు పంపించాడు. బెర్లిన్‌కు రేడియో ద్వారా పంపబడిన లెనిన్ సమాధానం 1920 ఫిబ్రవరి 21 వ న్యూయార్క్‌కు ప్రసారం చేయబడి, ఆ సాయంకాలమే "New York Evening Journal" లో ప్రచురించబడింది. ఈ సమాధానం జర్మన్ కమ్యూనిస్టు, సోషలిస్టు పత్రికలలో కూడా ప్రచురించబడింది. పుట 55.

[21] తాను వేసిన నాల్గు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసినదిగా లండన్ కన్సర్వేటివ్ వార్తాపత్రిక "Daily Express" ["డెయిలీ ఎక్స్‌ప్రెస్"] కోపెన్‌హాగెన్ ప్రత్యేక విలేకరి లెనిన్‌ను కోరాడు. లెనిన్ ఇచ్చిన సమాధానాలు కోపెన్‌హాగెన్‌లో ఫిబ్రవరి 22 వ అందాయి; "Daily Express"లో ఆ మరునాడు ప్రచురించబడ్డాయి. పుట 59.

[22] అమెరికన్ వార్తాపత్రిక "The World" విలేకరి లింకన్ ఎయిర్‌తో లెనిన్ సంభాషణ 1920 ఫిబ్రవరి మధ్యరోజుల్లో జరిగింది. లెనిన్ ఇంగ్లీషులోనే సంభాషించాడు. ఈ భేటీ మొదట లెనిన్ ఆఫీసులోనూ, తరువాత క్రెమ్లిన్‌లో ఆయన బసలోనూ జరిగింది.

సంభాషణ సుమారు ఒకే గంటసేపు జరిగింది. ప్రశ్న శీర్షికలు "The World"లో పడినట్లే ఇక్కడ పునర్ముద్రించబడ్డాయి. పుట 61.

[23] సోవియట్ రష్యాపై ఆంటాంట్ ప్రభుత్వాలు విధించిన దిగ్బంధన ఎత్తివేయబడుతుందనీ, సోవియట్ రష్యాతో వర్తకవాణిజ్యాలను అవి అనుమతించుతాయనీ సోవియట్ వార్తాపత్రికలలో 1920 జనవరి 18 న ఒక ప్రకటన పడింది. "సోవియట్ ప్రభుత్వం పట్ల మిత్రమండలి ప్రభుత్వాల విధానంలో ఏ మాత్రము మార్పు వచ్చినట్లూ దీని అర్థం కాదని" 1920 జనవరి 16 వ తేదీగల ఆంటాంట్ సుప్రీమ్ కౌన్సిల్ నిర్ణయం తెలియపర్చింది. పుట 61.

[24] నానా జాతి సమితి – మొదటి, రెండవ ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో మనిన అంతర్జాతీయ సంస్థ. ఇది 1919 లో విజేత రాజ్యాల పారిస్ శాంతి కాన్ఫరెన్స్‌చే స్థాపించబడి, దీని చార్టర్ వెర్సైయ్ల్స్ సంధిలో అంతర్భాగమైంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు మినహా, ప్రధాన సామ్రాజ్యవాద దేశాలన్నిటితోనూ సహా 43 దేశాలు నానా జాతి సమితిలో చేరాయి. సోవియట్ రష్యాకి వ్యతిరేకంగా సాయుధ వ్యవధానమును సంఘటితపరచే కేంద్రాలలో నానా జాతి సమితి కూడా ఒక కేంద్రమైంది. శాంతిని సుస్థిరం చేసేందుకూ, మరొక యుద్ధాన్ని వారించేందుకూ ఎట్టి సార్థకమైన పోరాటాన్నీ నానా జాతి సమితి సాగించలేదు. రెండవ ప్రపంచయుద్ధం ప్రజ్వరిల్లడంతో నానా జాతి సమితి పనిచేయడం కట్టుబడిపోయింది; 1946 ఏప్రిల్‌లో అది లాంఛనప్రాయంగా అంతమొందించబడింది. పుట 65.

[25] అలేక్సిన్‌స్కి – రష్యన్ సోషల్-డెమోక్రాట్, 1905–07 విప్లవంలో బోల్‌షెవిక్‌లను బలపరిచాడు, కాని తదుపరి విప్లవప్రతీఘాత శిబిరంలో చేరి, తన వ్యాసాల్లో లెనిన్‌నీ, బోల్‌షెవిక్‌లనూ దూషించాడు. పుట 70.

[26] "రాయితీలకై సాధారణ ఆర్థిక, న్యాయశాస్త్ర సంబంధములైన షరతులు" అనే ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ ఉత్తర్వు 1920 నవంబరు 23 న ప్రకటించబడింది. పుట 72.

[27] 1919 మే 26 న ఆంటాంట్ సుప్రీమ్ కౌన్సిల్ కొల్చాక్ పేర పంపిన లేఖను గురించి లెనిన్ ఇక్కడ సూచిస్తున్నాడు. ఈ లేఖలో కొల్చాక్‌కు సహాయంచేసేందుకున్నూ, "అఖిల రష్యా ప్రభుత్వం" అధినేతగా అతనిని గుర్తించేందుకూ ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, జపాన్ ప్రభుత్వాలు తమ సంసిద్ధతను ప్రకటించాయి. పుట 86.

[28] 1920 మే 10 తేదీని, ఆంటాంట్ ఆదేశాలననుసరించి బూర్జువా పోలెండ్ సోవియట్ రష్యాపై దాడిచేసిన కొద్ది సేపట్లోనే, పోలెండ్‌కోసం ఆయుధాలను "జాలీ జార్జి" అనే ఓడకు ఎక్కించేందుకు లండన్ డాక్ కార్మికులు నిరాకరించారు. వీరి సమ్మెను బహుళ సంఖ్య బ్రిటిష్ కార్మికులు బలపరచారు. 1920 ఆగస్టులో లేబర్ పార్టీ, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పార్లమెంటరీ కమిటీ అత్యవసర జాతీయ కాన్ఫరెన్స్‌ను సమావేశపరచాయి. కాన్ఫరెన్స్ ఆమోదించిన తీర్మానంలో, ఇతర విషయాలతోపాటు, ఈ విషయం కూడా వుంది: "ఈ యుద్ధాన్ని", అనగా సోవియట్ రష్యాపై యుద్ధాన్ని, "ఓడించేందుకుగాను సంఘటిత కార్మికుల యావత్తు ఆర్థిక శక్తీ ఉపయోగించబడుతుందని" కాన్ఫరెన్స్ ప్రభుత్వాన్ని హెచ్చరించుతూంది.

"జాతీయ కార్యాచరణ సమితి" ఒకటి కాన్ఫరెన్స్‌చే ఏర్పరచబడింది, కొలదికాలంలోనే సుమారు 250 స్థానిక కార్యాచరణ సంఘాలు స్థాపించబడ్డాయి.

కాన్ఫరెన్స్ ప్రారంభానికి కొద్దిరోజులకు ముందు, పోలిష్ యుద్ధరంగంలో ఎర్రసైన్యం తన ఎదురుదాడిని విరమించుకోవాలని డిమాండుచేస్తూ, ఇందుకు రష్యా ఔదల దాల్చనియెడల బ్రిటిష్ యుద్ధనౌకాదళం చర్యలు తీసుకుంటుందనీ బ్రిటన్ ప్రధానమంత్రి లాయిడ్ జార్జి బెదరించాడు. బ్రిటిష్ కార్మికుల శక్తివంతమైన ఉద్యమం ఫలితంగా ప్రభుత్వానికి తన కజ్జాకోరు పథకాలను పునఃపరిశీలించుకొనక తప్పిందికాదు. సోవియట్ రష్యాకి వ్యతిరేకంగా వ్యవధానాన్ని ప్రధానంగా సంఘటితపరచినవారిలో ఒకడైన విన్‌స్టన్ చర్చిల్ తన స్మృతులలో ఇలా రాశాడు: "పోలెండ్‌కు ఎట్టి బ్రిటిష్ సహాయానికీ వ్యతిరేకంగా బ్రిటిష్ లేబర్ పార్టీ తీవ్రమైన ఆందోళనను లేవదీసింది... బ్రిటన్‌లో అనేక భాగాలలో "కార్యాచరణ సమితులు" ఏర్పాటవుతూండెను. పోలెండ్ చితికిపోయిందంటే తత్ఫలితంగా సంభవించే ఘోరకలిగురించి ప్రజలో రవంతైనా అవగాహన వున్నట్టు ఎక్కడా కూడా కనబడ్డమే లేదు. ఈ ఒత్తిడుల ఫలితంగా, పోలిష్ ప్రభుత్వానికి రష్యా చేసిన ప్రతిపాదనలు 'ఒక స్వతంత్ర రాజ్యంగా పోలెండ్ యొక్క మానవజాతిశాస్త్ర సమ్మతమైన సరిహద్దులకు ఎట్టి దౌర్జన్యమునూ కలిగించడం లేదనీ,' ఈ ప్రతిపాదనలు నిరాకరించబడిన పక్షంలో రష్యాకు వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం ఎట్టి చర్యనూ తీసుకొనజాలదనీ సలహా ఇవ్వక మిస్టర్ లాయిడ్ జార్జికి తప్పిందికాదు." పుట 91.

[29] "సూహరెవ్‌క" – సూహరెవ్ మార్కెట్టు – ఇది మాస్కోలో వుంటూ, 1917 నుండి 1920 వరకూ బ్లాక్ మార్కెట్టు చట్టావ్యాపారానికి కేంద్రంగా ఏర్పడింది; 1920 డిశంబరు 13 న మాస్కో సోవియట్ ప్రెసీడియమ్ నిర్ణయాన్ని అనుసరించి ఇది మూసివేయబడింది. పుట 103.

[30] సావిన్‌కొవ్ – సోవియట్ రాజ్యాధికారపు తొలి సంవత్సరాలనాటి రష్యన్ విప్లవ ప్రతిఘాత నాయకులలో ఒకడు. పుట. 105.

[31] వాషింగ్టన్ కాన్ఫరెన్స్ 1921 నవంబరు 12 నుండి 1922 ఫిబ్రవరి 6 వరకూ జరిగింది. అమెరికా సంయుక్త రాష్ట్రాల చొరవపై పిలువబడిన ఈ కాన్ఫరెన్స్‌లో బెల్జియం, చైనా, ఫ్రాన్సు, గ్రేట్ బ్రిటన్, హాలెండ్, ఇటలీ, జపాన్, పోర్చుగల్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు పాల్గొన్నాయి. దూరప్రాచ్యమూ, పసిఫిక్ ప్రాంతములో వలస అధినివేశాల, ప్రభావ మండలాల పునర్విభజనను పూర్తిచేసుకోవడమే ఈ కాన్ఫరెన్స్ ఉద్దేశ్యం. కాన్ఫరెన్స్ నిర్ణయాలలో ముఖ్యమైనవి ఈ కింది పత్రాలలో పొందుపరచబడ్డాయి: పసిఫిక్ ప్రాంతంలో "భూభాగపు హక్కుల" రక్షణపై నాల్గు రాజ్యాలు (అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, జపాన్, ఫ్రాన్సులు) చేసుకున్న సంధి; చైనాలో "బారుగా తెరచిన కవాటం" సూత్రంపైన తొమ్మిది రాజ్యాలు చేసుకున్న సంధి; నౌకాదళ ఆయుధాల "పరిమితి"పై ఐదు రాజ్యాలు (అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, జపాన్, ఫ్రాన్సు, ఇటలీ) చేసుకున్న సంధి. పుట 123.

[32] జినోవా కాన్ఫరెన్స్ – లెనిన్ ప్రస్తావించుతూన్న ఈ అంతర్జాతీయ ఆర్థిక కాన్ఫరెన్స్ 1922 ఏప్రిల్ 10 నుండి మే 19 వరకూ జినోవా (ఇటలీ)లో జరిగింది. ఈ సమావేశానికి సోవియట్ రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, బెల్జియం, జపాన్, జర్మనీ మొదలైన 29 దేశాల ప్రతినిధులు హాజరయారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఒక పరిశీలకుని పంపించాయి.

రష్యాయొక్క ఆర్థిక ఇబ్బందులను అదనుగా తీసుకొని, రష్యాను తమకు బానిసగా చేసుకొనేటట్టి షరతులుగల ఒక అసమానపు ఒప్పందాన్ని రష్యాపై రుద్దేందుకు సామ్రాజ్యవాద రాజ్యాలు ఈ కాన్ఫరెన్స్‌లో ప్రయత్నించాయి. యుద్ధాత్పూర్వపు రుణాలతో సహా అన్ని రుణాల చెల్లింపు, జాతీయకరణ చేయబడిన వ్యాపారాలను వాటి వెనుకటి స్వంతదార్లకు తిరిగి ఇచ్చివేయడము, వగైరాలను అవి డిమాండుచేశాయి.

సామ్రాజ్యవాదుల అహంకారపూరితములైన డిమాండ్లను సోవియట్ ప్రతినిధివర్గం నిరాకరించి, సాధారణ నిరాయుధీకరణనూ, అన్ని యుద్ధ రుణాల రద్దునూ ప్రతిపాదించింది.

సోవియట్ రష్యాపట్ల ఫ్రాన్సు, బ్రిటన్‌లు ప్రదర్శించిన శత్రుత్వ వైఖరి కాన్ఫరెన్స్ భగ్నానికి దారితీసింది. చర్చనీయములైన సమస్యలు ప్రవీణుల కాన్ఫరెన్స్‌కు వదలివేయబడ్డాయి. ఈ కాన్ఫరెన్స్ 1922 జూన్, జూలైలలో హేగ్‌లో సమావేశమైంది, కాని జినోవా లాగానే ఇది కూడా ఎట్టి ఫలితములేకుండానే అంతమైంది. పుట 125.

[33] "ఒబ్లోమొవిజమ్" – బద్ధకము, విస్రబ్ధత, అలసత్వము, అసాధారణ ఉదాసీనత మిళితమైన స్వభావానికి భూస్వామి ఒబ్లోమొవ్ పెట్టినది పేరు. ఇదే పేరుతో వున్న నవలను ఐ.ఎ. గొన్చరోవ్ రచించాడు. ఈ నవల తొలిసారిగా 1859 లో ప్రచురించబడింది. ఈ నవలలో ఒబ్లోమొవ్‌దే ప్రధాన పాత్ర. పుట 127.

[34] 1922 జనవరి 6 నుండి జనవరి 13 వరకూ కాన్ (ఫ్రాన్సు) నగరంలో సమావేశమైన ఆంటాంట్ సుప్రీమ్ కౌన్సిల్ కాన్ఫరెన్స్‌కి ఇది వర్తించుతూంది; అంతర్జాతీయ ఆర్థిక, ఫైనాన్షియల్ కాన్ఫరెన్స్‌ను జినోవాలో సమావేశపరచాలని ఈ కాన్ఫరెన్స్ నిర్ణయించింది (చూ. 31 వ వివరణ). పుట. 130.

[35] కాన్ తీర్మానంలో (చూ. 34 వ వివరణ) మొదటి నిబంధన ఈ విధంగా వుంది:

"1. తమ అంతరంగిక ఆస్తి విధానాన్నీ, తమ ఆర్థికవ్యవస్థనూ, తమ ప్రభుత్వాన్నీ సంఘటితపరచుకునే సూత్రాలను నిర్ణయించుకోవడంలో ఇతర రాజ్యాలపై నియంతృత్వం అవలంబించే హక్కు తమకు గలదని రాజ్యాలు భావించుకొనగూడదు. ఈ విషయంలో ఏ వ్యవస్థను తాను ఎంచుకుంటుందో అది ఆ జాతి స్వవిషయం." పుట 134.

[36] రపాల్లో సంధి – 1922 ఏప్రిల్ 16 న, జినోవా కాన్ఫరెన్స్ జరుగుతూన్న సమయంలోనే, ఇటలీ దేశంలోని రపాల్లో నగరంలో సోవియట్, జర్మన్ ప్రభుత్వాల మధ్య కుదిరింది. ఈ రెండు రాజ్యాల మధ్యనూ దౌత్య సంబంధాల స్థాపనకూ, యుద్ధపరిహారాలను పరస్పరమూ వదలుకొనడమునకూ ఈ సంధి అవకాశం కల్గించింది. వెనుక జర్మన్ దేశస్థులకు చెంది, తదుపరి సోవియట్ ప్రభుత్వంచే జాతీయకరణం చేయబడిన వ్యాపారసంస్థలను తిరిగి ఇచ్చివేయాల్సిందనే డిమాండును కూడా జర్మనీ వదలుకుంది. సోవియట్ రష్యాను ఆర్థికంగా బానిసతనంలో వుంచడానికై పెట్టుబడిదారీ దేశాల ఐక్యసంఘటను సృష్టించేందుకు ఆంగ్లో-ఫ్రెంచి సామ్రాజ్యవాదుల యత్నాలు విఫలములయాయన్న విషయం ఈ సంధిపై చర్చలు జరగడంతో స్పష్టంగా నిరూపితమైంది. పుట 135.

[37] ఎడ్‌వార్డ్ హెర్రియో, ప్రముఖ ఫ్రెంచి రాజకీయవేత్త, 1922 సెప్టెంబరులో మాస్కోకు వచ్చి, సోవియట్ ప్రభుత్వ సభ్యులతో అనధికార సంభాషణలు జరిపాడు. ఆర్థికవ్యవస్థ పునర్నిర్మించుకోవడంలో సోవియట్ రాజ్యశక్తి సాధించిన విజయాల ప్రభావమూ, రష్యాపై జినోవా కాన్ఫరెన్స్‌లో అసమాన సంధిని విధించేందుకు కావించబడిన యత్నాల

భిన్నముయొక్క ప్రభావమూ ఫ్రెంచి బూర్జువా వర్గాలపై పడిన ఫలితంగా, ఫ్రాన్సు సోవియట్ రిపబ్లిక్‌ల మధ్య సంబంధాలను క్రమబద్ధం చేయడానికీ, వర్తకం అభివృద్ధి చేయడానికీ ఆత్రపడుతూండినట్టి ఈ ఫ్రెంచి బూర్జువా వర్గాల అభిప్రాయాలను హెర్రియో వ్యక్తపర చాడు. పుట 136.

[38] టర్కీలో ఆంగ్లో-గ్రీక్ వ్యవధానం పరాజయం పొందిన తరువాత సమీప ప్రాచ్యానికి సంబంధించిన సమస్యలపై గ్రేటు బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీలు సన్నాహాలు కావించుతూండిన కాన్ఫరెన్స్‌కి ఇది వర్తించుతూంది. సోవియట్ రష్యాకు అసలు కాన్ఫరెన్స్‌లో ప్రవేశంలే కుండా చేసేందుకే సామ్రాజ్యవాద రాజ్యాలు మొదట్లో ప్రయత్నించాయి, కాని అంతర్జాతీయంగా నానాటికి పెరుగుతూండిన సోవియట్ రాజ్య ప్రతిష్ఠను లెక్కలోకి తీసుకొనక వాటికి తప్పిందికాదు; నల్ల సముద్రపు జలసంధుల సమస్యను చర్చించే కాన్ఫరెన్స్ విభాగంలో మాత్రమే సోవియట్ పాల్గొనడానికి తాము సమ్మతించుతామని 1922 అక్టోబరు 7 న ఒక లేఖలో అవి ప్రకటించాయి. ఇందుకు సోవియట్ ప్రభుత్వం 1922 అక్టోబరు 20 న రాసిన లేఖలో తన నిరసన తెలియజేసి, తరువాత 1922 నవంబరు 2 న "ఆహ్వాన రాజ్యాలకు" మరొక లేఖను పంపి, అన్ని సమస్యలపైన జరిగే చర్చలలోనూ రష్యన్ సోవియట్ ఫెడరేటివ్ సోషలిస్టు రిపబ్లిక్, ఉక్రేనియన్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్, జార్జియన్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కూ పాల్గొనాలని అందులో గట్టిగా నొక్కిచెప్పింది.

సమీపప్రాచ్య కాన్ఫరెన్స్ లాసాన్ (స్విట్జర్లెండ్) లో 1922 నవంబరు 20 న ప్రారంభమై, 1923 జూలై 24 వరకూ జరిగింది. కాన్ఫరెన్స్‌కు గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, జపాన్, గ్రీస్, రుమేనియా, యూగోస్లావియా, టర్కీలు పాల్గొన్నాయి. నల్ల సముద్రపు జలసంధుల విషయమై ఒక నియమావళిని గురించి ఆర్.ఎస్.ఎఫ్.ఎస్.ఆర్; ఉక్రేనియన్ ఎస్.ఎస్.ఆర్; జార్జియన్ ఎస్.ఎస్.ఆర్ (మూడింటికీ ఒకే ప్రతినిధివర్గం ప్రాతినిధ్యం వహించింది), బల్గేరియాలు పాల్గొన్న చర్చలలో పరిశీలించబడింది. కొన్ని సమస్యలపై జరిగిన చర్చలకు ఆల్బేనియా, బెల్జియం, హాలండ్, స్పెయిన్, పోర్చుగల్, నార్వే, స్వీడన్ దేశాల ప్రతినిధులు ఆహ్వానించబడ్డారు.

ఇటు గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, జపాన్, గ్రీస్, రుమేనియా, యూగోస్లావియాలూ, అటు టర్కీకీ మధ్య శాంతి సంధి జరగడంతో కాన్ఫరెన్స్ ముగిసింది.

నల్ల సముద్రం జలసంధుల సమస్యపై ఈ ఇంటర్వ్యూలో లెనిన్‌చే స్వీకరించబడిన ప్రతిపాదనలను సోవియట్ ప్రతినిధివర్గం కాన్ఫరెన్స్ ఎదుటకు తీసుకువచ్చింది. అయినప్పటికీ ఈ ప్రతిపాదనలకు అంగీకారం లభించలేదు. లాసాన్ కాన్ఫరెన్స్‌చే ఆమోదించబడినట్టి నియమావళిని గూర్చిన కన్‌వెన్షన్ (ఒప్పందం) ఎట్టి సమయంలోనైనా సరే ఏ జెండా

కిందనైనా సరే ప్రయాణం చేస్తున్న వ్యాపార, యుద్ధ నౌకలకు జలసంధుల గుండా స్వేచ్ఛా మార్గం వుండాలని నిర్ధరించింది. తనకుగల న్యాయశాస్త్రసమ్మతమైన హక్కులను ఈ కన్వెన్షన్ ఉల్లంఘించుతూందనీ, నల్ల సముద్ర ప్రాంతపు దేశాల భద్రతలకు ఇది హామీ ఇవ్వడంలేదనీ భావించడం కారణంగా ఈ సాంప్రదాయాన్ని సోవియట్ యూనియన్ స్థిరపరచలేదు. పుట 138.

[39] ప్రముఖ బ్రిటిష్ పారిశ్రామికవేత్త జాన్ ఉర్క్వార్ట్‌తో ప్రాథమిక ఒప్పందంపై విదేశ వాణిజ్య ప్రజా కమిస్సార్ లియొనీద్ క్రాసిన్ బెర్లిన్‌లో 1922 సెప్టెంబరు 9 న సంతకం చేశాడు. 1922 అక్టోబరు 5 న జరిగిన ఆర్.సి.పి.(బి.) సెంట్రల్ కమిటీ సర్వసభ్య సమావేశమూ, ఆ మరుచటి దినం, అక్టోబరు 6 న ప్రజా కమిస్సార్ల కౌన్సిలూ, బ్రిటిష్ ప్రభుత్వం సోవియట్ రష్యా పట్ల అనుసరించుతూన్న శత్రుత్వ విధానమూ, ఒప్పందపు అసమాన నిబంధనలూ కారణంగా ఒప్పందాన్ని నిరాకరించేందుకు నిర్ణయించాయి. పుట 140.

[40] వోల్ఖొవ్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు — సోవియట్ రష్యాలో నిర్మించబడిన మొట్టమొదటి బృహత్ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు; ఇది వోల్ఖొవ్ నది గట్లపై నిర్మించబడింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం 1918 లో ప్రారంభమైంది, కాని 1921 లో అంతర్యుద్ధం అంతమైన తరువాత వరకూ నిర్మాణపు పనులు సరిగా సాగలేదు. వోల్ఖొవ్ విద్యుత్కేంద్రం 1926 లో తెరువబడింది. పుట 148.

[41] జినోవాలో 1922 ఏప్రిల్ 10 నుండి మే 19 వరకూ జరిగిన అంతర్జాతీయ ఆర్థిక కాన్ఫరెన్స్‌ను గురించి చిచేరిన్ ప్రస్తావిస్తున్నాడు. పుట 151.

[42] అంతర్జాతీయ ఆర్థిక కాన్ఫరెన్స్ (జినోవా కాన్ఫరెన్స్) భగ్నమని అర్థం. పుట 158.